వాల్కార్టు బ్రదర్సు

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No M. 1118 Vol 35 No. 7 WEDNESDAY 7th APRIL 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ప్రశస్తమైన
ఆయుర్వేదౌషధములు

శాస్త్రీయమైన 200 రకముల ఆయుర్వేదౌషధములు, పేటెంటు మందులు ఎల్లప్పుడూ మా వద్దను, మా ఏజంట్లు అందరివద్దను సిద్ధముగ నుండును.
కేట్లాగు, సలహాకు చితము. ఏజంట్లు కావలెను.
శ్రీ లక్ష్మావధుల సుబ్రహ్మణ్యశాస్త్రి. A.V.A.C
రామకృష్ణా ఆయుర్వేద ఫార్మసీ,
గుంటూరు జిల్లా

ఈసంవత్సరాంతంలోపుగా అమెరికాకు ప్రధాని నెహ్రూ ప్రయాణం

బెర్లిన్ నగరంపై బ్రిటిషు రష్యన్ విమానాలు ఢీకొని కూలిపోయినవి

ప్రమాదంలో 14 మంది దుర్మరణం: రష్యాకు బ్రిటిష్ సేవాని ఆక్షేపణ

బెర్లిను, ఏప్రిల్ 5: లండన్ నుంచి బయలుదేరి బెర్లిను నగరానికి వెడుతున్న బ్రిటిష్ యూరోపియను ఎయిర్ వేసు కాలూకు విమాన మొకటి నిన్న మధ్యాహ్నం ఆకాశమార్గంలో 13 వేల అడుగుల ఎత్తున రష్యను యుద్ధ విమానంతో ఢీకొని ముక్కలు ముక్కలై నేలకూలింది. తత్ఫలితంగా అందులో వున్న పదిమంది ప్రయాణీకులు నల్గురు వైమానికులు దుర్మరణానికి గురియైనారు. ఈ విమానంతో ఢీకొన్న రష్యను విమానం గూడ బ్రద్దలై నేలకూలింది. అందులో వున్నవారు యావన్మంది మరణించారు. ఈ సంఘటన రష్యన్ ఆక్రమిత జర్మనీ భూభాగంలో జరిగింది.

ఈ వివాదసంఘటనను బ్రిటిష్ అధికారులు చాల తీవ్రమైనదిగా పరిగణిస్తున్నారని, బెర్లిన్‌లోని బ్రిటిష్ ఉద్యోగి ఒకడు వెల్లడించాడు జర్మనీలోని బ్రిటిష్ సర్వసేనాని సర్ బ్రియాన్ రాబర్ట్సన్, యీ సంఘటనమీద సోవియట్ సర్వసేనాని యైన మార్షల్ సోకొలాంస్కీకి ఆక్షేపణ తెలియజేశాడు. బ్రిటిష్ కంట్రోలింగ్ మిషన్‌లోని ప్రముఖ ఉద్యోగులు, రాబర్ట్సన్ సహా రెండుగంటలసేపు చర్చించారు. తరువాత బ్రిటిష్ ఆక్షేపణ తెలుపుటకు రాబర్ట్సన్ మార్షల్ సోకొలాంస్కీ వద్దకు వెళ్లాడు. మార్షల్ వద్దకు వెళ్లబోయేముందుగా, బ్రిటిష్ విమానాలన్నీ, యుద్ధవిమానాలతో డ్వాటుతో ప్రయాణం చేయాలని రాబర్ట్సన్ ఉత్తర్వులు జారీ చేశాడు. కాని బ్రిటిష్ విమానాల శోరికి పోటీగా మార్షల్ సోకొలాంస్కీ సోవియట్ విమానాలన్నీ యీ ఉత్తర్వులు ఉపసంహరించబడినవి. యీ కారణ సంఘటనపట్ల, సోవియట్ మిలిటరీ ప్రభుత్వం సంతాపాన్ని వెలిబుచ్చింది.

సర్ రాబర్ట్సన్ పంపిన సమాచారాన్ని ఆధారంగా పెట్టుకొని రేపు కామన్సు సభలో యీ విమాన ప్రమాదాన్ని గురించి విదేశాంగమంత్రి బెవిన్ ఒక ప్రకటన చేస్తాడని లండన్ విదేశాంగకార్యాలయోద్యోగి తెలియజేశాడు.

ఈ విమాన ప్రమాదాన్ని కళ్లారా చూచినవారు చెప్పే సమాచారాన్ని బట్టి చూస్తే, బ్రిటిష్ విమానం గాలో విమానాక్రమంలోనుటకు సిద్ధమవుతుండగా రష్యన్ యుద్ధవిమానం మీదకు దుముకింది. 2 విమానాల రెక్కలు అతివేగంతో ఢీకొనడం మూలంగా 2 కూలి పనిచేలుతున్నది.

'బర్లిన్‌లో అగ్రరాజ్య ప్రతిష్టంభన

పరిష్కారానికి అనుకూల పరిస్థితులు

బెర్లిన్, ఏప్రిల్ 5: బెర్లిన్ నగరానికి, పాశ్చాత్య జర్మనీకిమధ్య రాకపోకలపై ప్రయోగింపబడిన నిర్బంధాలు యీ రోజున కొంత సడలింపబడినవి తమ ఉభయులను యెదుర్కొంటున్న యిబ్బందులను తొలగించుకోవడానికి పశ్చిమదేశాలకు రావలసిందని సోవియట్ జనరల్ డాట్సెంకు పంపిన ఆహ్వానాన్ని బ్రిటిషు డిప్యూటి మిలిటరీ గవర్నర్ అంగీకరించాడు. ఈ ఆహ్వానాన్ని అంగీకరిస్తూ నాల్గు అగ్రరాజ్యాలపర్యవేక్షణలతో ట్రిపుల్ సంప్రదింపులు జరిపితే అనవసర కాలయాపనకలుగకుండా పోతుందని, బ్రిటిషు డిప్యూటి మిలిటరీ గవర్నర్ సూచించాడు: రోడ్డు రాకపోకలు, నదీ రవాణాలు మామూలుగా సాగుతున్నాయి. బ్రిటిష్ ఆక్రమిత జర్మనీ నుంచి మిలిటరీ గవర్నర్ రాబర్ట్సన్‌తో బెర్లిన్‌కు బయలుదేరివచ్చే మిలిటరీ రైలు సోవియట్ ఆక్రమిత జర్మనీలో రెండు నిముషములపాటు నిలిపివేయబడింది. రైలులోని బ్రిటిష్ సైనిక ప్రధాన కార్యాలయానికి రష్యన్ సంప్రదింపులకై ఫీల్డుమార్షల్ లార్డు మాంట్‌గోమరీ తరలోగా వచ్చాడు తీయన రేపు, మార్షల్ సోకొలాంస్కీ (సోవియట్ సేనాని) తో విందు చేయడానికై బెర్లిన్ వెళ్ళవచ్చునని తెలుస్తున్నది. మిత్రమండలి కొమాండెంటూరా (బెర్లిన్ పాలకసంఘం) కు సంబంధించిన రెండు ఉపసంఘ సమావేశాలలో సోవియట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాని వైజ్ఞానిక విషయాలకు సంబంధించిన ఉపసంఘ సమావేశాన్ని బహిష్కరించారు.

సోవియట్ సైనికాధికారి మృతకళేబరం

బెర్లిను, ఏప్రిల్ 5: బ్రిటిష్ ఆక్రమిత బెర్లిను నగర ప్రాంతంలో, లెహ్రాటర్ స్టేషను దెబ్బలగా ఉన్న రైలు మార్గం మీద ఒక సోవియటు సైనికోద్యోగి చచ్చి పడి వున్నాడు తీయన ఎలా మరణించాడో సరిగా తెలియదు కాని జర్మను పోలీసులు చేసిన ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నవి తీయనను ఎవరో కాల్చి చంపారని తొలిప్రకటనలో వెల్లడించబడింది. కాని తరువాత, యీయనకిరీటంపై యొక్కడాగాయం తగులలేదని విడ్డూరపు కథ తగిలి మరణించి ఉండవచ్చునని రెండవ ప్రకటనలో తెలియపర్చబడింది.

యూసా ఊరి వాయిదా

రంగూన్, ఏప్రిల్ 5: బర్మా మాజీ ప్రధానమంత్రియైన యూసాను ఇంకొకనాలుగురోజులలో ఉరితీయకలని ఉండగా, సుప్రీంకోర్టువారు ఇవాళ జైలు అధికారులకు ఉరితీయడం వాయిదా వేయవలసిందని ఉత్తర్వు చేశారు.

కమ్యూనిస్టులపై భారత ప్రభుత్వచర్యలు

బ్రిటిష్ రాజకీయవర్గాల భావన

లండన్, ఏప్రిల్ 5: కమ్యూనిస్టులపై భారతప్రభుత్వం తీసుకొన్న చర్యలకు బ్రిటన్‌లో అధికప్రచారం లభించింది. ఐతే పత్రికలు భారతదేశంలోని పరిస్థితిని బెర్లిన్ పరిస్థితితోనూ, ప్రత్యేకించి బెర్లిన్ పరిస్థితితోనూ పోల్చివేశవి. భారతప్రభుత్వచర్యలు బ్రిటిష్ ప్రజలకు ఆశ్చర్యం కలిగించాయి. భారతదేశంలోని కార్మికోద్యమ అంతరంగిక పరిస్థితి తెలుసుకొని ఉన్న బ్రిటిషువారికి మాత్రం ఇది ఆశ్చర్యం కలిగించలేదు.

బ్రిటిష్ ఉన్నత రాజకీయవర్గాలలో ఇందుపై వ్యాఖ్యలు లేవనీ, భారతప్రభుత్వ చర్యలు భారతదేశానికి సంబంధించినవనీ వారు తలుస్తున్నారనీ గోల్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు. కమ్యూనిస్టుప్రచారాన్ని ఎదుర్కొనేందుకై భారతప్రభుత్వం తీసుకొన్న ఈ చర్యలవల్ల భవిష్యత్తులో ఎట్టి పరిణామం కలుగవచ్చునో అని మాత్రమే ఆ వర్గాలవారు భావిస్తున్నారు. కమ్యూనిస్టుల చర్యలవల్ల కలిగే అపాయాలపై పండిత నెహ్రూచేసిన ప్రకటనతో భారతదేశాన్ని అవగతంచేసుకొన్న అందరూ ఏకీభవించగలరు. కమ్యూనిస్టులచర్యలు భారతీయ కార్మికులకు క్షేమకరమనుకూడా ఎవరూ అంగీకరి చలేదు గత 25 సంవత్సరాలలో ఈ కమ్యూనిస్టులు ముఖ్యంగా కాన్పూర్, మద్రాసు, హైదరాబాదు, బొంబాయిలలోనే తమ విధానాలను ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించారు. కమ్యూనిస్టు రాజకీయ పోరాటానికి మాత్రమే కార్మికులను ఉపయోగించారు. కార్మికులధనం నిరర్థకయోగమైన సమ్మెలకై వ్యయం చేయబడినవి చక్కని వ్యవస్థగలిగిన అహ్మదాబాద్‌లోని కార్మికులు సమ్మెల అవసరం లేకుండానే తమ పరిస్థితులను అభివృద్ధి చేసుకున్నారు. బొంబాయిప్రభుత్వం కార్మికులకు సౌకర్యాలు కలిగించడంలో చాలావరకు సఫలీకృతమైంది కమ్యూనిస్టులపై చర్యలకు అనుబంధించి కార్మికులను వ్యవస్థీకరించడానికి ప్రభుత్వం కృషిచేస్తే కార్మికులపై కమ్యూనిస్టులకున్న ప్రభావం క్రమంగా నశించిపోతుంది. —గ్లోబ్.

ట్రూమన్‌తో ప్రపంచ పరిస్థితిపై చర్చలు

చాలాకాలంక్రితం వచ్చిన ఆహ్వానాన్ని పాటించడానికి జవహర్లాల్ అంగీకారం

దక్షిణ ఆసియారాజ్యాలకు ప్రత్యేక మార్షల్ పథకాన్ని పరిశీలించే అవకాశం

వాషింగ్టన్, ఏప్రిలు 5: ప్రస్తుత ప్రపంచ పరిస్థితినిగురించి, ట్రూమన్ అధ్యక్షునితోటి, అమెరికా ప్రభుత్వోద్యోగులతోటి స్వయంగా చర్చించేందుకు గాను, భారతప్రధాని పండిట్ నెహ్రూ యీ సంవత్సరాంతంలోగా యెప్పుడో ఒకప్పుడు అమెరికాకు రావడానికి తాత్కాలికంగా ఒక యేర్పాటు జరిగిందని అమెరికా ఉద్యోగులు యివ్వాళ వెల్లడించారు.

"అమెరికాకు రావలసిందని పండిట్ నెహ్రూను అమెరికా ప్రభుత్వం చాలాకాలం క్రితమే ఆహ్వానించింది. న్యూఢిల్లీలోని తమ రాయబారవర్గ సలహాదారుడైన హెచ్. డబ్లు. నాథన్ ద్వారా ఈ ఆహ్వానాన్ని అమెరికా పంపింది. ఈ ఆహ్వానాన్ని పండిట్ జీ అంగీకరించాడు కాని అమెరికా ప్రయాణానికి నిర్దిష్టంగా యే తేదీని యింతవరకూ నిర్ణయించుకోలేదు. భారత పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలను ఆచరణలో పెట్టడానికి అమెరికా యేదైనా ద్రవ్యసహాయం చేసేదీ లేదీ నెహ్రూ అమెరికా వెళ్లినప్పుడు తప్పకుండా చర్చకు రాగలదు. బర్మా, భారతదేశాలు కమ్యూనిస్టులతో చాలా బాధపడుతుండటంచేత, దక్షిణ ఆసియా దేశాలకు గూడా యేదైనా ఒక రకపు మార్షల్ ప్రణాళికను వర్తింపజేయడం అవసరమా అనే విషయమై అమెరికా ప్రభుత్వం ఈ చర్చల మూలంగా ఒక నిర్ణయానికి రాగల సూచన కన్పిస్తుంది. ఇలాంటి ప్రణాళిక అవసరమున్నట్టు ప్రస్తుతం యిక్కడ యెవరూ అనుకోవడంలేదు ఏమైనాముందు ముందు జరిగే సంఘటనలపై, ఈవిషయం ఆధారపడి ఉంటుంది. ఇప్పటికైతే పండిట్ నెహ్రూ అమెరికాకు రాకపోవడానికి యిక్కడివారు ముఖ్యంగా రెండు కారణాలు చెబుతున్నారు.

అతి గడ్డుకాలాల్లో భారతప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలను పండిట్ నెహ్రూ నడుపుతున్నాడని, అందుచేత ఆయన స్వదేశంలో ఉండడం యెంతైనా అవసరం.

రెండవది: ఇండో పాకిస్థాన్ వివాదాలు పూర్తిగా పరిష్కరించబడేటంత

(4-వ పేజీ చూడుడు)

ప్రభుత్వపారిశ్రామికవిధానంపై అధినివేశశాసనసభలో తీర్మానం

ప్రభుత్వమే నడిపే పరిశ్రమలు కొన్ని ప్రభుత్వ అజ్మాయిషీకింద నడిచేవి మరికొన్ని; వ్యక్తులు సాగించేవి ఇంకా కొన్ని వుండగలవని వివరణ

న్యూ ఢిల్లీ, ఏప్రిలు 6: భారత ప్రభుత్వం అవలంబించతలచిన పారిశ్రామిక విధానాన్ని నిర్వచిస్తూ, పరిశ్రమల శాఖామంత్రి డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ అధినివేశ శాసనసభలో నేడొక తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు; తీర్మానం మీద చర్చ రేపు జరుగుతుంది.

ప్రభుత్వముయొక్క పారిశ్రామిక తీర్మానంలోని ప్రధానాంశాలివి:—

పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు వేసి వాటిని అమలుజరిపించడానికి ఒక జాతీయ ప్లానింగ్ కమీషన్ను ప్రభుత్వం స్థాపించగోరుతున్నది వస్తూత్పత్తి మీదనే జాతీయ సౌభాగ్యం ఆధారపడి ఉంటుంది కాబట్టి, ఉత్పత్తి సాధ్యమైనంత అధికం చేయడమే పరమ ప్రధాన కర్తవ్యంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. వస్తూత్పత్తి అధికం చేయడానికి ప్రయత్నించకుండా, దేశంలో ఇప్పటున్న యత్కించిత్ సంతర్పుతు ఉన్న పరిస్థితి అందరికీ సమానంగా పంపకం చేసి ఊరుకుంటే, దానివల్ల ఎవ్వరికీ ఏమీ లాభం ఉండదు; అది కేవలం దారిద్ర్యాన్ని అందరి పంపిణీ సమానంగా పద్దతిమీద అవుతుంది. పరిశ్రమలను తక్షణం మనం వాంఛిస్తున్నంత మేరకు స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వం వద్ద తగిన సాధన సంపత్తి అంగబలము ప్రస్తుతం లేకపోవచ్చును. దీనికి కావలసిన వ్యవస్థ క్రమేణ ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. పరిశ్రమలన్నీ 8 తరగతులుగా విభజింపబడినవి:—(i) ప్రభుత్వమే స్వయంగా నిర్వహించవలసిన పరిశ్రమలు; (ii) ప్రభుత్వం కంట్రోలు కింద నడపవలసిన పరిశ్రమలు; (iii) పైచేటు పెట్టబడి దారులకు వదలివేయదగిన పరిశ్రమలు

వర్తమాన పరిశ్రమలను అన్నిటినీ కూడా ఉన్నపాలంగా తన స్వాధీనం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి ఉన్నది; ఆ ప్రకారం ఏ పరిశ్రమనైనా ప్రభుత్వం హస్తగతం చేసుకుంటే, నూతన రాజ్యాంగంలో నిర్వచించబడిన, ప్రాతిపదికపాక్కులను అనుసరించి స్వంతదారులకు సమంజసమైన నష్టపరిహారం ఇవ్వబడుతుంది ప్రభుత్వం హామీ ఇస్తున్నది.

పైనజెప్పిన 8 తరగతులలోనూ మొదటి తరగతి కిందకువచ్చే పరిశ్రమలు రెండు భాగాలకింద విభజించబడినవి. మొదటి భాగంలోకి వచ్చే పరిశ్రమలన్నిటినీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే స్వతంత్రతీసుకొని తన స్వంత యాజమాన్యాన నిర్వహిస్తుంది. ఆపరిశ్రమలివి:

ఆయుధాలు, మందుగుండు సామానుల ఉత్పత్తి; అణుశక్తి ఉత్పత్తి, రైల్వేరవాణా. ఈపరిశ్రమలలో పైచేటు పెట్టబడి దారులకు స్థానంవుండదు.

ఇక రెండో భాగానికి చెందిన పరిశ్రమలివి: బొగ్గు, ఇనుము, ఉక్కు, విమానాలు, నౌకలు, టెలిఫోన్లు, టెలిగ్రాఫ్, వైర్లెస్ పరికరాలు, ఖనిజతైలాలు. ఇప్పుడుటివున్నఉత్పత్తి చేస్తున్న పరిశ్రమలను మాత్రం ఇంకో 10 ఏళ్ళ పాటు స్వంతపెట్టుబడి దారులకే వదిలివేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నది; ఈలోగా వీటి అభివృద్ధికి ప్రభుత్వం కాయకల్పలతో దోడ్పడుతుంది. పదేళ్ల తర్వాత ఈపరిశ్రమల విషయమై ప్రభుత్వం పునరాలోచన జరుపుకుంటే; అయితే వీటి ఉత్పత్తికి ఇప్పుడు ఉన్న పరిశ్రమలతోడు అదనంగా కొత్త పరిశ్రమలను నెలకొల్పవలసినట్లయితే, అవి పూర్తిగా ప్రభుత్వం చేతిమీదుగానే జరుగుతుంది. అంటే పైచేటు పెట్టబడి దారులకు ఈ పరిశ్రమలలో కొత్తగా ప్రవేశం ఇవ్వబడదు.

మిగతా పరిశ్రమలన్నిటిలోనూ పైచేటు పెట్టుబడిదారులకు స్థానం ఉంటుంది. ప్రభుత్వం ఈ పరిశ్రమలలోకూడా క్రమేణ భాగస్వామ్యం సంపాదించుకుంటుంది.

మూడో తరగతి కిందికివచ్చే పరిశ్రమలు దాదాపు 18 దాకా ఉన్నవి. 'దేశరక్షణతో సంబంధం ఉన్న కొన్ని పరిశ్రమలు' కూడా ఈ జాబితాలోనే చేర్చబడినవి. వీటి అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ప్రణాళికలు వేయిస్తుంది; ఈ పరిశ్రమల నిర్వహణ కూడా కేంద్రప్రభుత్వం పర్యవేక్షణ కింద జరుగుతుంది "దేశరక్షణతో సంబంధం ఉన్న పరిశ్రమలు" అన్ని శీర్షిక కింద ఉల్లేఖించబడిన పరిశ్రమలలో ఈ క్రింద ప్రధానమైనవి:— కార్లు, లారీలు, ట్రాక్టర్లు; రాసాయనిక ద్రవ్యాలు; ఎరువులు; తుండులు; ఉన్ని, పత్తి, బట్టలు; సిమెంటు, పంచదార, కాగితం, న్యూస్ప్రింటు కాగితం, విమాన, నౌకాయానం; ఖనిజాలు; ఉప్పు.

ప్రభుత్వం కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఒక పంచాలక సంఘాన్ని (డైరెక్టరేటు) స్థాపించవలచింది. కుటీర పరిశ్రమల సాధ్యమైనంతవరకూ సహకార పద్ధతిని నడిపించడానికి ప్రభుత్వం ప్రయత్ని

(4-వ పేజీ చూడుడు)

"ప్రపంచ ఆహారపరిస్థితి ఆశాజనకంగానే ఉన్నది"

అంతర్జాతీయ ఆహారసంఘం ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 5: ప్రపంచ ఆహార పరిస్థితిలో యుద్ధానంతరం ఏర్పడిన దారుణ విషమస్థితి కొంతవరకు బాగుపడిందనీ, భవిష్యత్తు ఇప్పటి మొదటి సారిగా కొద్దిగా ఆశాజనకంగా కనిపిస్తున్నదనీ, అంతర్జాతీయ ఆహారసంఘంవారు ఆహార వ్యవసాయ సంస్థ సమావేశానికి దాఖలుచేసిన నివేదికలో వ్రాశారు.

"యుద్ధాలలో ఈ యేడు శీతర్తువు తన మామూలు ఉగ్రత్వం ప్రదర్శించలేదు; అదీగాక, ఆస్ట్రేలియాలో కరువు అనుకున్నదానికంటే ఎక్కువగా పండినది, అర్జెంటినా ఇబ్బడిగా ధాన్యం ఎగుమతిచేస్తోంది; ఈ మూడు కారణాలవల్ల 1947-48 లో ప్రపంచ ఆహారపరిస్థితి చాలవరకు బాగుపడ్డది; భవిష్యత్తు కూడా ఇప్పుడు మొదటి సారిగా కొంత ఆశాజనకంగానే కనిపిస్తోంది."

కాశ్మీర్ సమస్య అంతులేకుండా వాయిదాపడే అవకాశం

లేక్ సక్సెస్, ఏప్రిల్ 6: కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో ఏర్పడిన ప్రతిష్టంభన ఇప్పటికీ యథాప్రకారంగానే వున్నది. భద్రతామండలి ఇంత ప్రధానమైన సమస్యపై కట్టేబట్టనటుగా వ్యవహరిస్తున్నందుకు, ఇండియా పాకిస్థాన్లకు చెందిన ఉభయపక్షాల ప్రతినిధులు తమ ఆందోళనను కనబరచడం ప్రారంభించారు.

ఈ సమస్యా పరిష్కారానికి ఏపద్ధతిలో వ్యవహరిస్తే బాగా వుంటుందో మండలి నూతన అధ్యక్షుడు లోపెజ్ (కొలంబియా ప్రతినిధి) ఇంతవరకు తేల్చుకోలేక పోతున్నట్లు కనబడుతున్నదని విషయజ్ఞులు తెలియజేస్తున్నారు.

ఉభయపక్షాలతోనూ ఇరవై సంప్రదింపులు జరిపాడుగాని, సమస్యను మొదటికి తెచ్చి కేవలం పాతవిషయం నేకరించడం తోనే మే ఈసంప్రదింపులు జరిపినట్లు తెలియవస్తున్నది. పరిష్కారానికి దారితీయగల కొత్తపద్ధతిని దేన్నీ ఇరవై సూచించలేదు.

పాలస్తీనా విషయంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల కారణంగానే కాశ్మీర్ సమస్యపై కాలహరణం జరుగుతున్నదని అధ్యక్షుడు లోపెజ్ భారత ప్రతినిధివర్గానికి అంతరంగిక సమావేశాలలో వివరించినట్లు ఇక్కడ విశ్వసిస్తున్నారు.

పాలస్తీనా సమస్యా పరిశీలనకు విశ్వరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 16 వ తేదీన సమావేశమవుతుంది కాబట్టి, ఈలోపుగానే కాశ్మీర్ సమస్యపై చర్చకు భద్రతామండలి సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని అధ్యక్షుడు డా॥ లోపెజ్ మాట ఇచ్చాడు.

సమితి సమావేశంలో జరిగే పాలస్తీనా చర్చ ఫలితంగా కాశ్మీర్ వ్యవహారం అనుకున్న పడిపోవచ్చుననీ, అంతేగాక చాలా కాలం కాశ్మీర్ సమస్య వాయిదాపడినా పడవచ్చునని ఇక్కడ యిప్పటికే కొంతమంది అభిప్రాయపడుతున్నారు.

ఫిన్లెండు రష్యాల ఒడంబడిక

హెల్సింకీ, ఏప్రిల్ 6: రష్యాతో పరస్పర సహాయ ఒడంబడిక చేసుకోడం విషయమై రాయబారాలు సమాప్తమైనవనీ, కాని అంతే ఒడంబడికమీద సంతకాలు మాత్రం ఇంకా పెట్టలేదనీ, ఫిన్లెండు రాయబారవర్గ ప్రతినిధి ఒకడు గతరాత్రి మాస్కోలో ప్రకటించాడు.

పాకిస్థాన్‌లో ముస్లిం కాందిశీకుల ఇక్కట్లు

కరాచీ, ఏప్రిలు 6: భారతసంస్థానాల నుంచి పాకిస్థానకు వచ్చిన ముస్లింకాందిశీలందరూ మళ్లీ ఇండియాకు తిరిగి వెళ్లిపోవడం ఇక్కడ అ. భా. సంస్థాన ముస్లింలీగుశాఖకు చాలా ఆందోళనకరంగా ఉన్నది.

పాకిస్థాన్‌లో కాందిశీకులు చాలా ఇక్కట్లు పడుతున్నమాట వాస్తవమేనని కాని ఈ కష్టాలకు కాందిశీకులు కొంతకాలంపాటు ఓర్చుకోవాలనీ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కాందిశీకులకు ఇతోధికంగా సాయపడాలనీ సంస్థానాలీగు కార్యదర్శి మహమ్మద్ కజ్జాపిచేశాడు.

మంచూరియా రాజధానిపై కమ్యూనిస్టుసేనలముట్టడి

ప్రభుత్వ సేనల అఖండ విజయం

నాన్‌కింగ్, ఏప్రిల్ 5: మంచూరియా రాజధాని చాంగ్‌చుంగ్‌ను సంరక్షించుచున్న ప్రభుత్వసేనలు నేడు కమ్యూనిస్టు సైనిక దాడులను తిరుగగొట్టి రాజధానికి పశ్చిమోత్తరంగా అనేక కీలక ప్రాంతములను ఆక్రమించుకొన్నట్లు ప్రభుత్వ వర్గాలవల్ల తెలుస్తున్నది.

ముక్డెన్‌కు 40 మైళ్లు ఉత్తరంగా ప్రభుత్వ సేనలు పోరాక కమ్యూనిస్టుదాడిని ప్రతిఘటించినట్లుకూడా తెలుస్తున్నది. తూర్పు మూయాన్ రాష్ట్రంలో కమ్యూనిస్టుసేనలు రాష్ట్ర రాజధానిపై తీవ్రంగా దాడి జరుపుతున్నవి ఈ రంగంలో యుద్ధం రోజురోజుకి ఉధృతమౌతున్నట్లు వార్తలు వస్తున్నవి. రాజధానినగరానికి సమీపంగా ఉన్న నగరాలనుండి ప్రభుత్వసేనలు ఉపసంహరించబడుచున్నట్లు కూడా తెలుస్తున్నది. సూయాన్ రాజధానికి 35 మైళ్ల దూరంలోనే కమ్యూనిస్టుసేనలు సంకులసమరం సాగిస్తున్నవి. షాంటంగ్‌లో కూడా కమ్యూనిస్టుసేనలు కొన్ని విజయములను సాధించినవి. దక్షిణ షాన్సీరాష్ట్రంలో ప్రభుత్వ కోటకిన్‌ఫెంగ్‌పై కమ్యూనిస్టుసేనలు దాడి ప్రారంభించినవి. పట్టు ప్రతీకారంకొరకు తీవ్రంగా పోరాటం సాగిస్తున్నవి. పట్టణ మధ్యభాగంలో కొత్త విమానాశ్రయాన్ని నెలకొల్పడానికి పనులు చురుకుగా సాగుతున్నవి.

అ. భా. సంస్థానముస్లింలీగు వార్షిక సమావేశం

కరాచీ, ఏప్రిల్ 5: ఇక్కడ 1948 మే ఆఖరువారంలో అ. భా. సంస్థాన ముస్లింలీగు వార్షిక సమావేశం జరిగినప్పుడు, ఇండియా పాకిస్థాన్‌లకు రెండు వేర్వేరు సంస్థానముస్లింలీగులను స్థాపించడం విషయము చర్చకు వస్తుంది.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ఫాల్గున బ॥త్రయో॥ 1948 సం॥ ఏప్రిల్ 7 బుధవారం

బు॥త్రయో॥ శ4-19 పూర్వా రా10-8 కౌ॥ల ప 11-24 ల 8-51 కు.

బ॥ చతుర్దశి ఏప్రిల్ 8 గురువారం

గు॥ చతుర్దశి సా॥5-45 ఉత్తరా రా॥11-58 కౌ॥ల ప 8-24 ల 10-8 కు.



ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ఫాల్గున బ॥త్రయో॥

బుధవారము

ఆచరణ సాధ్యముకాదు

వార్తా స్వాతంత్ర్యము నుగురించి జనీవాలో సమావేశమైన సభానిర్ణయములు, కేవలము సుభాషితములనుట తప్ప ఆచరణకు సుసాధ్యమనుటకు వీలు లేదు. ప్రపంచములో శాంతి భద్రతలను కాపాడుటకు, ఎట్టి విచక్షణ లేకుండ మానవ హక్కుల విషయమున గౌరవమును పెంపొందించుటకు పత్రికా విలేఖరులవిశిష్టనిర్ణయము చేయబడినది. కల్మషరహితమైన వ్యాఖ్యానము, నిష్పాక్షికమైన యథార్థ విషయములను తెలియజేయుట, నిర్నిబంధమైన వార్తా సేకరణ మూలమున ప్రపంచ ఆర్థిక, సాంఘిక, సమన్వయ పరిష్కారమునకు తోడ్పడుట, ఏరాజ్యము, వ్యక్తులు, వర్గములు, జాతులు, భాష, తత్వములయెడ గాని హేయభావము కలిగించు ప్రచారమును నిరోధించుటకు ప్రయత్నించవలెను అను పత్రికా విలేఖరుల విధ్యుక్తధర్మము కూడ పై తీర్మానము తెలియజెప్పినది. విలేఖరు అందరికీ వార్తలను అంపుటకు సమానసౌకర్యము లుండవలెనని అమెరికను సూచన అంగీకరింపబడినది.

వార్తానంస్థల స్థాపనగూర్చి చేసిన సూచనలు శాంతపరిక ఆచరణకు సాధ్యమవచ్చును గాని వార్తాసేకరణ, స్వాతంత్ర్యమును గూర్చినది సాధ్యముకాదు. అనలు ఈ పదమునకే నిర్వచనము చెప్పుట కష్టము కొన్ని దేశములకు విదేశ పత్రికావిలేఖరులు వెళ్లుటకే వీలులేదు. ఒకవేళ అది వీలైనప్పటికి వారికిష్టమైన సమాచారమును పంపుటకు వీలులేదు. దీనిని అధిగమించుటకే అనలు తనమహాదేశము ఏర్పరుచుటలో ఉద్దేశమవచ్చును. ఒక్కొక్క దేశములో అవసరమునుబట్టి వార్తా సేకరణకు ప్రచురణకు పూర్తిస్వాతంత్ర్యముండక పోవచ్చును. నేడు భారతదేశములో మతకలహముల ఫలితముగా అశాంతిని అరికట్టుటకు దానికి సంబంధించిన వార్తా ప్రచురణ అనేక నియమములకు లోబడియుండవలసి యున్నది. అటువంటి సమయములో విదేశ పత్రికా విలేఖరులకు మాత్రము వార్తలను సేకరించి పంపుటకు స్థానిక విలేఖరులకన్న ఎక్కువ స్వాతంత్ర్యముండుటకు సాధ్యమగునా? గత సంవత్సరము మన దేశములో జరిగిన అల్లరులను గురించి, విదేశ విలేఖరులు పంపిన వార్తలు అతిశయోక్తిగనున్నవని ప్రధాని పండితనెహ్రూ విమర్శించుటేగాక వారికిచ్చిన సమపాయములను దుర్వినియోగపరచుచుండినికూడ హెచ్చరించి శాలలనుస్థాపించియుండవచ్చును కార్పొరేషనుకు తెలుగువారే కమిషనరుగ నున్నారు, ఇక తెలుగువారికి కార్పొరేషను అన్యాయం చేయుట ఎట్లు జరుగుననిరి. ప్రభుత్వములో 5 గురు మంత్రులుండగా జరుగనిది, కార్పొరేషనులో ఒక కమిషనరున్న జరుగునా? శ్రీ గోపాలరెడ్డిగారి వ్యాఖ్యానమునుగురించి కమిషనరుగారు ఏమనుకొనిరో? శ్రీ రామలింగారెడ్డిగారు చెప్పినట్లు చెన్నపట్టణము రాష్ట్రము నకు రాజధాని అవుటవల్ల రాష్ట్రములోని ప్రాంతీయభాషల బోధనా సౌకర్యములు కల్పించుటకు ప్రభుత్వము బాధ్యత వహించవలసియున్నది. తమకు తామై పాఠశాలలు స్థాపించకపోయినా ఉన్నపాఠశాలలందు తెలుగును బోధించవలసినదని పట్టుపట్టవచ్చును వారందరికీ ప్రభుత్వము గ్రాంటులు నిచ్చుచున్నది కదా? అకస్మికముగ తెలుగుభాష బోధనను నిలుపుట అనేక అనుమానములకు దారితీసినది. రాష్ట్ర విభజనలో చెన్నపట్నము ఎవరికి చెందవలెను వివాదము నకు దీనికి సంబంధమున్నదని అనుమానములు లేకపోలేదు. అనేక చోట్ల అనేక సంఘటనలు వెలిబుచ్చుటవల్ల వాటి నిజానిజములు తెలిసికొనుటకు విచారణసంఘము నియమింపవలసినదని విద్యామంత్రిని అడిగెదమని శ్రీ గోపాలరెడ్డిగారనిరి. కాని అది అవసరచర్చలకు నిందలకు దారితీయును గాని అనలు కోరిన ప్రయోజనమును సిద్ధింపచేయదు గదా? కావలసినది పాఠశాలలో తెలుగు భాషాబోధనము. పట్టణ జనాభాలో నగముమంది తెలుగువారున్నారు అంత సంఖ్యగలవారి పిల్లలకు తెలుగు నేర్చుకొనుటకు పాఠశాలలలో సౌకర్యము కలిగించుటే ప్రభుత్వ తక్షణ కర్తవ్యము అని గ్రహించి దాని కనుక్రమించుట మంచిది.

ప్రభుత్వ కర్తవ్యము

పన్నవట్నములో పాఠశాలలందు తెలుగుభాషను బోధించుట విరమించినందుకు మద్రాసు ప్రభుత్వమును ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు విమర్శించుట ఉచితము. ఈ విషయమున పత్రికలద్వారా కొంత అలజడి జరిగినప్పటికి, ఆంధ్రజాననాయకులు గాని పెద్దనాయకులుగాని శ్రద్ధ వహించలేదు. శ్రీ గోపాలరెడ్డిగారిచ్చిన సమాధానము శ్రీ రామలింగారెడ్డిగారి నిగాని తదితరులను గాని తృప్తిపరచగలదనుటకు వీలులేదు. అది కేవలము బాధ్యతను తప్పించుకొని సమర్థించుకొనుటకు పనికి వచ్చినదిగాని, సమంజసముగ లేదు. కార్పొరేషను, ప్రైవేటు సంస్థల యాజమాన్యమున యున్న పాఠశాలలందు ఏభాషను బోధించవలసినదీ చెప్పతమకు అధికారము లేదనిరి. కాని కార్పొరేషను దాదాపు ప్రభుత్వసంస్థ క్రిందనే లెక్కకదా? పోనీ దానిపైతమకు అధికారము లేకపోయినప్పటికి అనలు ఎందుకు తెలుగుభాషను బోధించుట విరమించిరో ప్రభుత్వము విచారించి తెలిసికొనియుండవచ్చునుగదా? అదీ కాకపోయిన ప్రభుత్వమే కొన్ని పాఠశాలలందు ఏభాషను బోధించుట ఎట్లున్నదనూ ప్రచురణకు బాధ్యుడైన సంపాదకుడు తెలుగువారే కనుక దృక్పథము నుబట్టి వార్తల స్వభావముండును. నభారంభమున సోవియటురష్యా ప్రతినిధి చెప్పినట్లు సాంఘికాదర్శముల విషయమునన్న వైరుధ్యమునను నరించి, సమాచారమువ్వ తిరస్కరించుటకు ఒక దేశప్రభుత్వమునకు అధికారము లేకపోయిన రాజ్యాధికారమును సంకుచిత పరచినట్లేయగును. ఒక వర్గము యెడ, తత్వము యెడ హేయభావము కలుగకూడదనుట, ప్రపంచశాంతిని కాపాడుట పత్రికావిలేఖరి ధర్మమని ఉద్ఘాటించినంతమాత్రమున ప్రయోజనములేదు. రాజకీయముగ వివిధ దేశముల మధ్య వైరుధ్యమున్నపుడు ఆదేశముల పత్రికలు, విలేఖరులు మాత్రము అతి నిష్పాక్షికబుద్ధితో ఉందురనుట, ఉడవలెననుట ఆచరణ సాధ్యము కాదు. తమ ప్రజల పక్షమున ప్రభుత్వము ఒక విధానము అవలంబించుచుండ పత్రికలు, విలేఖరులు భిన్నవైఖరిని అవలంబితురనుట అసహజము. రష్యాలోని పత్రికలు వార్తలు ప్రభుత్వము నిర్ణయించిన రీతిని ప్రకటింపబడుచున్నవను విమర్శకు ఇతరదేశములలో పెట్టుబడిదారుల చేతులందున్నవని జవాబుచెప్పుట కద్దు కాబట్టి వార్తాసేకరణ స్వాతంత్ర్యయథార్థ విషయములను తెలియజేయుట, నిర్నిబంధమైన వార్తా సేకరణ మూలమున ప్రపంచ ఆర్థిక, సాంఘిక, సమన్వయ పరిష్కారమునకు తోడ్పడుట, ఏరాజ్యము, వ్యక్తులు, వర్గములు, జాతులు, భాష, తత్వములయెడ గాని హేయభావము కలిగించు ప్రచారమును నిరోధించుటకు ప్రయత్నించవలెను అను పత్రికా విలేఖరుల విధ్యుక్తధర్మము కూడ వార్తలను సేకరించి పంపుటకు స్థానిక విలేఖరులకన్న ఎక్కువ స్వాతంత్ర్యముండుటకు సాధ్యమగునా? గత సంవత్సరము మన దేశములో జరిగిన అల్లరులను గురించి, విదేశ విలేఖరులు పంపిన వార్తలు అతిశయోక్తిగనున్నవని ప్రధాని పండితనెహ్రూ విమర్శించుటేగాక వారికిచ్చిన సమపాయములను దుర్వినియోగపరచుచుండినికూడ హెచ్చరించి సోవియటు ప్రతినిధి గ్రోమికోయున్న యాత్రేను ప్రతినిధియున్నారాలేదు.

పాలస్తీనాలోని అరబ్బుల హైయరు కమిటీ శాలూను పైను చెయిర్మను అగు జమాలహుసేన్సునుగారు ఐక్యరాజ్యసమితి యొక్క సర్వసభ్య సమావేశమునకు హాజరగుటకై వచ్చిరి. ఇవి ఏప్రిలు 16 తేదీని జరుగును. విదేశీయుల అధికారంలో పాలస్తీనా ఉండుటకు అరబ్బులు ఎతమాత్రము సహింపరని జమాలు హుసేన్సునారు చెప్పిరి. జరుగబోయే చర్చలు శాంతియుత పద్ధతిలో జరుగవన్నవి.

వార్తల సేకరణ ప్రచార స్వాతంత్ర్యం

భారతీయ ప్రతిపాదనకు జినీవా సభామోదం

జినీవా, ఏప్రిల్ 5: ప్రపంచశాంతి భద్రతల పరిరక్షణవిషయంలోనూ, యేవిధమైన తత్వతేడాలుండమానవుల నాశ్రయించట్ల గౌరవాన్ని పెంపొందించుటలోనూ యితోధికంగా సహాయపడగలిసిన బాధ్యత పత్రికారచయితలపై నున్నదని ఐక్యరాజ్యసమితి వార్తా స్వాతంత్ర్యసంఘసమావేశంలో యేకగ్రీవంగా తీర్మానించబడింది. భారత ప్రతినిధివర్గం ప్రతిపాదించిన తీర్మానంలో యిది ఒక అంశము. ఈ తీర్మానానికి యే విధమైన సవరణలు సూచించకుండ ప్రాచ్యాత్య పత్రికారచయితలు ఏకగ్రీవంగా ఓటుచేశారు. ఇలా వోటుచేయడం యిదే ప్రథమం. పత్రికారచయితల భావ స్వాతంత్ర్యము, వార్తాస్వాతంత్ర్యములను హామీ యివ్వవలసిందిగా సూచించే అమెరికన్ తీర్మానంగూడ సమావేశంలో ఆమోదింపబడింది. యుద్ధ ప్రచారాలపై నిర్బంధాలను ప్రయోగించాలని కోరుతూ సోవియట్ రష్యా ప్రతిపాదించిన తీర్మానం నిరాకరింపబడింది.

భారత ప్రతినిధివర్గ తీర్మానం

పత్రికా రచయితలు, ఆయా సందర్భాలకు యథోచితంగా యథార్థవిషయాలు యెరుకదేశ్యంలేకుండా, తెలియజేయాలి, కుత్సితబుద్ధిలేకుండా వాటిపై వ్యాఖ్యాన చేయాలి.

మానవజాతి నెదుర్కొంటున్న ఆర్థిక సాంఘిక సమస్యలు ఒక చోటినుంచి మరియొకచోటికి సమాచారము యథేచ్ఛగా ప్రచారమవటంద్వారా సుఖంగా పరిష్కరించబడజాలవని, దోహదకువ్వాలి వివిధ దేశాలమధ్యా, వ్యక్తుల మధ్యా, వర్గాల మధ్యా, వివిధజాతుల, మతముల, వేదాంతపరమైన నమ్మకాలమధ్య విద్వేషాన్ని రగుల్కొల్పడానికి తోడ్పడుకూ బుద్ధిపూర్వకంగా సాగింపబడే దుష్ప్రచారాన్ని, సందర్భశుద్ధి లేకుండా వ్యాప్తి అయ్యే వార్తలను ఖండించడానికి పూనుకోవాలి" అని భారత ప్రతినిధివర్గ తీర్మానంలో పత్రికారచయితల విధ్యుక్త ధర్మాలు నిర్వచింపబడినవి. ప్రతి దేశంలోనూ ఒకటి రెండు అనధికార వార్తా సంస్థల అభివృద్ధికి తగిన పోత్సాహమివ్వాలని సూచిస్తూ భారత ప్రతినిధి వర్గం ప్రతి మరియొక తీర్మానం గూడా ఆమోదింపబడింది. పత్రికా రచయితలు తమ ధర్మాన్ని నిర్వచించుకొంటూ తమకు తామె ఒక స్మృతి తయారు చేసుకోవాలని, భారత ప్రతినిధి వర్గ కార్యదర్శి సర్ ఎ. రామస్వామి మొదలియార్, చైనా ప్రతినిధి డా॥ పి. సి. చాంగ్ గారలు వాదించారు.

పత్రికా వార్తల ప్రచురణపై కొన్ని నిర్బంధాలను (సెన్సార్‌షిప్) ప్రయోగించడానికి సంబంధించి, అంతర్జాతీయ ఒడంబడిక యేదైనా తయారుచేసి సందర్భంలో, భారతదేశ మెదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని, మతకల్లోల సమయాలలో పత్రికావార్తలపై ప్రయోగింపబడిన నిర్బంధాలు చాలా ఉపకరించునని బొంబయి క్రానికల్ సంపాదకుడు శ్రీ వీ, ఆలిండియా రేడియో డైరెక్టర్ చౌదరిగారలు వాదించారు.

నెహ్రూ అమెరికా ప్రయాణం

(1-వ పేజీ తరువాయి)

వరకు, ముఖ్యంగా ఐరోపా పునర్నిర్మాణానికి సంబంధించిన ఆంగ్లో-అమెరికన్ ప్లానులు పూర్తి అయ్యేటంతవరకూ, నెహ్రూను అమెరికాకు రప్పించకుండా ఉండడమే మంచిదని అమెరికా ప్రభుత్వోద్యోగులు అభిప్రాయపడడం. ఐరోపా పునర్నిర్మాణానికి సంబంధించి ఆంగ్లో-అమెరికన్ ప్లానులు పూర్తికాకముందే నెహ్రూను అమెరికాకు రప్పించడం జరిగితే, సోవియట్ వ్యతిరేక కూటమిలోకి భారతదేశాన్ని గూడా లాగుతున్నారనే అభిప్రాయం ప్రబలుతుందని గూడా వీరు భయపడ్డారు" అని వాషింగ్టన్‌లోని అమెరికన్ ప్రభుత్వోద్యోగులు చెప్పారు.

యూరపు ప్రయాణం?

లండన్, ఏప్రిల్ 5: చిరకాలంకండి డానింగు వీధి, న్యూఢిల్లీల మధ్య పండిత నెహ్రూ బ్రిటను ప్రయాణంపై సంభాషణలు జరగుతూవచ్చాయి. ఈ వేసవిలో పండిత నెహ్రూ యూరపు, అమెరికాలకు ప్రయాణం చేస్తాడన్న వార్తలకు తిరిగి ప్రాముఖ్యత వచ్చింది. ఈ వార్తలపై లండనులోని ఇండియా భవనం కార్యాలయంగాని, వైట్‌హాల్‌గాని అంతకంగా ఏమీ చెప్పలేకపోతున్నారు. ఈ వార్తలు ఒట్టి పుకార్లని ఇండియా కార్యాలయం వారు చెప్పారు. ఏమీ తెలియదని వైట్‌హాల్ ఉద్యోగులు అన్నారు.

కాని, పరిస్థితులు అవకాశం ఇచ్చినప్పుడు పండిత నెహ్రూ లండను రావాలని చాలాకాలంనుండి బ్రిటిష్ ప్రభుత్వం ఆతురత చూపుతోందని రాజకీయ వర్గాలలోని విజ్ఞులు అంటున్నారు. ప్రధాని ఆట్లీకోసమూ, ఇతర మంత్రులతోనూ చర్చలు జరిపి సంబంధాలు ఏర్పరచుకోవడమే రాకకు కారణం.

అవకాశం చిక్కినవెంటనే పాకిస్తాను ప్రధానమంత్రి కూడా లండన్ రావలని వైట్‌హాల్ వర్గాలు వాంఛిస్తున్నవి.

నౌకారవాణా చట్ట సవరణ బిల్లు

అధినివేశ పార్లమెంటు ఆమోదము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: జనఘడ్ సంస్థానమునకు జెందిన కొంత ఆస్తిని పరిపాలకుని (అడ్మినిస్ట్రేటరు) వశము గావించు బిల్లును, 1947 సం॥పు నౌకారవాణాకంట్రోలు చట్టమును సవరించు బిల్లును, ఢిల్లీ అల్మీరు మెర్వాకా అద్దె కంట్రోలు చట్టమును యింకను పరించు బిల్లును నేడు అధినివేశ పార్లమెంటువారు ఆమోదించిరి. 1922 సం॥పు భారత రాజదేశపన్ను చట్టమును యింకా సవరించు బిల్లును, 1947 సం॥ వర్తకలాభాలపన్నును ఇంకా సవరించు బిల్లును సవరువారు సెలెక్టు కమిటీకి నివేదించిరి.

వాణిజ్య శాఖమంత్రి శతుమున డా॥ శ్యాంప్రసాదముఖర్జీగారు నౌకారవాణా కంట్రోలు చట్టమును ప్రతిపాదించుచు బిల్లు పరిమిత విస్తృతికలదైనప్పటికి చాలా ముఖ్యమైన సిద్ధాంతము దానిలో నిండియున్నదని, ఇకనుండి ప్రభుత్వమువారికి భారత వర్తక శాలలపైనే కంట్రోలుండెనని, యిప్పుడు భారతదేశ నౌకలకుగూడ ఈ కంట్రోలు వర్తించునని, నౌకారవాణా సలహాలు కమిటీవారి ముఖ్య సలహాలు పొందుపరచబడిన సమగ్రమైన బిల్లు నొకదానిని నిర్వచింప చర్యలు గైకొనబడెనని, త్వరలో ఈవిషయము సభవారియెదుటికి వచ్చునని డా॥ ముఖర్జీగారు చెప్పిరి. దేశములో రవాణా పరిస్థితి చక్కబడకపోవుచేత నౌకారవాణా కంట్రోలు విషయమై తాము అధికారము లుంచుకొనుచుండిరనిరి.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి సూచనపై, బిల్లును పరిశీలించినదానికంటె మరియొక సంవత్సరము జీవముగా నుండు పరచనను డా॥ ముఖర్జీగారు ప్రతిపాదించిరి. సవరణ అమోదింపబడెను బిల్లుకూడ సభవారి ఆమోదము పొందెను.

1947 సం॥పు అజ్మీర్ మెర్వారాష్ట్ర అద్దె కంట్రోలు అక్టోబరుతో సవరించబిల్లును సభవారు ఆమోదించిరి. చట్టమునందలి ఒక లోపమును సవరించుట బిల్లుయొక్క ధ్యేయమై యున్నది.

1922 సం॥ భారత రాజదేశపన్నుచట్టమును, 1947 సం॥ వర్తకలాభాలపన్నును యింకా సవరించుటకు ఆర్థికమంత్రి ప్రతిపాదించిన బిల్లును సభవారు సెలెక్టుకమిటీకి నివేదించిరి. ఈ బిల్లును ఈ సమావేశములోనే చర్చించి ఆమోదింపవలదని యుండిరి. కాని సవరణలు సాంకేతికవిషయధూయిష్టము లగుటచేత సెలెక్టుకమిటీవారు వానిని సరిగముగా పరిశీలింపవలెనని ఆర్థికశాఖమంత్రి సూచించెను దేశాదాయ రక్షణకై సవరణలు అవసరమయ్యెనని, బిల్లును సెలెక్టుకమిటీకి పంపవలెనని శ్రీ ఆనంతశయనంగారు గావించిన ప్రతిపాదన ఆమోదింపబడెను.

సభ రేపటివరకు వాయిదా పడినది

ఆస్ట్రియా ఇవ్వవలసిన నష్టపరిహారం

అనేక విషయాలపై అగ్రరాజ్యాలకు అంగీకారం

లండన్, ఏప్రిల్ 5: ఆస్ట్రియాపై అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు ప్రతినిధులు జరుపుతున్న సమావేశంలో, అనేక విషయాలలో నాలుగుదేశాలకు ఏకాభిప్రాయం కుదిరింది.

ఆస్ట్రియాలో జర్మనీకిఉన్న ఆస్తులకు పరిహారంగా, తాము ఆస్ట్రియాసుంచి రాబట్టుకోదలచిన మొత్తాలను నాలుగు దేశాలు చాలావరకు తగ్గించివేయడానికి అంగీకరించినవి. రష్యాకు తూర్పు ఆస్ట్రియాలో నూనెవస్తులు సౌకర్యాలు ఎంతకాలం వరకు ఇవ్వాలి అన్నవిషయమై కూడా స్థూలంగా అంగీకారం కుదిరింది.

ఆస్ట్రియా మొత్తంమీద ఉత్పత్తిఅయే చమురులో ఎన్నోవంతు రష్యాకుఇవ్వాలి అన్న దానిమీదకూడా ఇంచుమించు ఏకాభిప్రాయం కుదిరింది. తవవంతుకు నూరింట 60 పాళ్లు రావాలని రష్యా, తమ వంతుకు నూరింట 58 పాళ్ళు రావాలని, మిగతా రాజ్యాలు అంటున్నవి. ఈ విషయాన్ని పునరాలోచించడానికి ప్రతినిధులు నిర్ణయించారు.

యూరోపియను రాజ్యాల ఆర్థిక దుస్థితి

ఇంకా మూడేళ్లతరువాత కూడా సహాయం కావాలి

జినీవా, ఏప్రిల్ 6: అమెరికా ప్రభుత్వము తన మార్షలు పథకము ననుసరించి యూరోపులోని పశ్చిమ ప్రాంత రాజ్యాలకు ఆర్థిక పునర్నిర్మాణము నిమిత్తమై కొంత ద్రవ్యసహాయము చేయనున్నది రష్యా కలుకుబడిలో నున్నటువంటి అయిరోపాఖండ తూర్పురాజ్యాలకు మార్షలు పథకము ప్రకారం ధనసహాయము చేయబడదు. మార్షలు పథకం వర్తించే రాజ్యాల ప్రతినిధులన్నూ, తూర్పుప్రాంత రాజ్యాల ప్రతినిధులన్నూ చేరి యున్నటువంటి ఆర్థిక వ్యవహార కమిటీయొకటి ఐక్యరాజ్య సమితిచే నియమింపబడెను. ఈ కమిటీ తయారుచేసిన నివేదిక నేడు స్విట్జర్లాండు దేశ ముఖ్యనగరమైన జినీవాలో ప్రకటింపబడెను.

ఈ నివేదికలో ఈ క్రింది విషయములు నూచింపబడెను:—

యూరోపియను రాజ్యాలలో యంత్రపరిక్రమలు గత యుద్ధకాలంలో ధ్వంసమైనవి తిరిగి అవి పరిపాటి స్థితికి రావాలి యంత్రాగారములలో ఏరకపు ఉత్పత్తి హెచ్చాలి. పరకను యూరోపియను రాజ్యాలవారు యితర దేశాలకు విరివిగా రవాణా చేసి తమ వ్యాపారలాభాలు వృద్ధిచేసికొని తమ దేశాలకి కావలసిన పరకను ఖండాంతర దేశాలనుండి తెప్పించుకొనాలి. ఈ యూరోపియను రాజ్యాలకు ప్రస్తుతం తమ ఎగుమతులు కిమ్మతుకంటె దిగుమతుల కిమ్మతు ఎక్కువగా ఉంది. ఈ వ్యాపార వ్యత్యాసము 200 కోట్ల డాలర్లవరకు ఉన్నది. యుద్ధంలో వర్తకనావలు చాలా నాశనమైనవి. ఇతర దేశాలవారు యీ యూరోపియను రాజ్యాలకువచ్చి పెట్టుబడులు పెట్టుటలేదు. ఇతర ద్రవ్యాధారాలు లేవు. అమెరికానుంచి యీదేశాలకు చాలా పరకు వస్తోంది. ఈ దిగుమతి చాలావరకు తగ్గవలెను. అయిరోపా రాజ్యాల ఉత్పత్తి నూటికి 50 వంతు హెచ్చవలెను ఈ దేశాలకు ప్రస్తుతం ఇతరరాజ్యాలనుండి విలువపుజు ఎక్కువగా వచ్చుచున్నవి కాని తీవ్రతావపర పొదుపులే ఎక్కువగా కావాలి.

1951 సం॥ నాటికిగూడా యీ యూరోపియనురాజ్యాలు యుద్ధపూర్వపు సంపన్న స్థితికి రాజాలవు. వ్యవసాయం అభివృద్ధి చెందినప్పటికి 1951 నాటికి యీ యూరోపియను రాజ్యాలు తమకు కావలసిన ఆహారవస్తువులో నూటికి 88 వంతు వరకు ఇంకా ఇతరదేశాలనుంచి తెప్పించుకోవలసిన స్థితిలోనేయుండును. ఇప్పటికంటె 1951 సం॥ నాటికి అదేకాలంలో నూటికి 5 లేక 6 వంతున అరాజ్యాలలో జనసంఖ్య హెచ్చువలనకు జనులకుదినితావపరమల కొరత ఏర్పడి సుఖజీవనము చేయలేరు. కనుక 1951 సం॥ నాటికి ఇంకొకొత్త మార్పులు పథకములు యీ యూరోపియను రాజ్యాల అర్థికాభ్యుదయమునకు అవసరమగును.

శ్రీనగర్‌లోయసంరక్షణ

భారతసైనికుల ధైర్యసాహసాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: దాదాపు అందుమా సములుగా శ్రీనగర్‌లోయ రహదారులను బ్రిగేడియర్ యల్. పి. సెన్ సీలు పంరక్షించుచున్నవి. ఉరిపై పట్టి జరపడానికి, గాని లేక తప్పుకు నుండుకు సాగడానికిగాని దుండగులు అనేకపథాలు ఈ అయిదుమాసాల్లోనూ ప్రయత్నాలు చేశారు. కాని బ్రిగేడియర్ సెన్ సేనలు దుండగుల దాడులను ప్రతిఘటిస్తూ అనేకమందిని నష్టపరిచారు. భారతసైనికులు ఈ రంగంలో అనేక ఇబ్బందులకు లోనుకావలసి వచ్చింది. జోయిన వర్షం కురుస్తూఉండగానే పోరాటం సాగింపవలసివచ్చింది. నిద్రాహారాలుకూడా అవకాశాలే. విశ్రాంతి అనేది లేకుండా పనిచేసి తమకు అప్పగింతపెట్టినపని పూర్తిచేయడానికి పీడన జనిపేస్తున్నారు. జనవరిమాసం మధ్యవరకూ. దుండగులు 500 మంది హతాహతులుగా మహురావైపు లాడిచేసి మవసేనలకు నందు వెనకల సంబంధలేకుండా చేసి తేయడానికి విద్యుచ్ఛక్తి తంత్రిక్రాన్ని ధ్వంసంచేయడానికి ప్రయత్నించారు. కాని వీరి ప్రయత్నాలేవీ ఫలించలేదు ఈ గుండెసుల సమ్మాహవర్తమానం మనవారికు సాయంత్రం 7 Kotబలి తెలిపింది. అర్ధరాత్రివేళ బయలేరిపోయి లీలంనడిచిన్నుంచి మాటుకేసుకుని కూర్చున్నారు. ఉదయం దుండగులపై దాడిజరపి వాళ్లనాయకుడ్ని హతమార్చారు. పరిస్థితులు ప్రభావించిన వని తెలుసుకొని దుండగు పారిపోయారు. ఈ విధంగానే మన సైనికులు రెండు మూడు దఫాలు దుండగులనుగ్రహించి ముందుగనే రిపైండి విజయంగా నష్టపరచారు ఈ సంఘటనలలో పాల్గొన్న వారందరు 31 సంవత్సరాలలోపు యువకులే.

గోధ్రాపుర దహన వివరములు

ఢిల్లీ, ఏప్రిలు 5: నేడు ఇండియా పార్లమెంటులో మహమ్మదు తాహిరుగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చుచు భారతప్రధాని పండిత జవహరిలాల్ నెహ్రూగారు బొంబాయి రాజధానిలోని గోధ్రాపుర దహనమునుగూర్చి యీ క్రింది వివరములు చెప్పిరి.

గోధ్రాలో జరిగిన కొట్లాటల మూలముగా 600 మందులు 1,000 ఇండ్లవరకు తగులబడెను. వీరిలో సగము హిందువుల యిండ్లు, సగము మహమ్మదీయుల ఇండ్లు. 16 మంది మరణించిరి. 25 మంది గాయపడిరి పోలీసువారి తుపాకీ కాల్పులవల్ల మరణించినవారు గాయపడినవారుకూడా పై జెప్పిన లెక్కలో చేర్చబడియున్నారు. ఇప్పటి పట్టణములో అల్లరులు లేవు. అంతా ప్రశాంతంగానే ఉంది. ఈ కొట్లాట విషయమై ఐక్యరాజ్యసమితికి పాకిస్తాను ప్రభుత్వమువారు నివేదించెనని వదంతులు కలవు, కాని, ఆ విషయమై అధికారరీత్యా ఇండియా గవర్నమెంటుకు వర్తమానమేమియు రాలేదు.

29-3-48 తేదీని బొంబాయి అసెంబ్లీలో హోంమెంబరు ఒక ప్రకటన చేసెను. గోధ్రా స్థావరాలమీద జరిగిన దహనమునుగూర్చి వివరించి చెప్పెను. అంతకంటె నేను ఎక్కువగా చెప్పదగినదేమియు లేదు. ఒక మహమ్మదీయభక్తుని సమాధిమీదనున్న జెండాఒకటి శాంతి శీకుల ఉద్రేకింపులోనికిరాందనే ఊడలగిరి.

వారిలో కొందరు ప్రాసిక్యూషను చేయబడిరి. 25-3-48 తేదీని మహమ్మదీయులు నివసించు ప్రాంతములో హిందువైన కాంతిశీకుడు కత్తితో పొడిచివేయబడెను. అటుపిమ్మట మహమ్మదీయులలోని ఒకడు శాంతిదారు పొడిచివేయబడెను. అటు పిమ్మట మరికొందరు పొడిచివేయబడిరి. పోలీసులు అడ్డగించగా వారిమీదకూడ జనులు దౌర్జన్యంచేసిరి. 25-3-48 పటాలము రప్పింపబడెను 27-3-48 కొందరు ఉద్రేకపూరితులై మహమ్మదీయులపైబడిరి. చాలామంది తగిలి చేయబడిరి. ఆరోజునకు రెండు ముస్లిం యిండ్లకు నిప్పు టించబడెను.

గోధ్రాలో ఉన్నదే ఒక్క పైరు ఇంజను. అది పరిగ్గా పనిచేయడంలేదు. అందువల్ల ఇంటలను ఆర్పుటకు వీలుకాలేదు.

పైరుఇంజను మేస్త్రీ ఒక మహమ్మదీయుడు. అతడు ఎక్కడికోపారిపోయెను. లోనావాలానుండియు బరోడానుండియు రెండు పైరుఇంజనులు వచ్చెను. ఇంతలో కట్టెమంటలు నిప్పంటుకొనెను

పైరుఇంజనులు వచ్చెనుగాని నీరుసమృద్ధిగా చేరవలలేదు.

ప్రభుత్వ పారిశ్రామిక విధానం

(1-వ పేజీ తరువాయి)

న్నది. పారిశ్రామికులకు కార్మికులకు మధ్య ఉండవలసిన సహకార సంబంధాల విషయమై గత డిసెంబరులో జరిగిన పారిశ్రామిక సమావేశమందు ఒక తీర్మానం చేయబడింది ప్రభుత్వం ఈ తీర్మానాన్ని అమలుజరపడానికి నిర్ణయించింది. తీర్మానం సారాంశం ఇది - "పెట్టుబడిదారులకు కార్మికులకు పరిశ్రమలమీద వచ్చేలాభాలు న్యాయంగా పంపకం అయేట్లు చూడాలి. ముడిపదార్థముల ఉత్పత్తిదారులకు బాకీపడ్డ వార్లకు చెల్లింపకుండా చేయడానికి, పరిశ్రమదార్లకు పరిరక్షణలాభాలు తీసుకుండా నిగ్రహించాలి, ఇందుకు పరిశ్రమలమీద తన్నులు మొదలైన సాధనాలను ప్రభుత్వము యథేచ్ఛగా ప్రయోగించవచ్చును. లాభంలోంచి పరిశ్రమయొక్క భవిష్యత్ అభివృద్ధికి కార్మికుల జీతాలు హెచ్చింపుకు, కొంత మొత్తం తీసేసి, తీయగా మిగిలిన మొత్తం మీదనే తన్నులు విధించబడతవి" లాభాలలో కార్మికుల వంతుకు కేటాయించే భాగం ఉత్పత్తి హెచ్చు తగ్గుల ననుసరించి నిర్ణయించబడాలని ప్రభుత్వంఅభిప్రాయపడుతోంది.

కార్మికులకు న్యాయమైన వేతనాలను, పెట్టుబడిదారులకు న్యాయమైన లాభాలను, కార్మికుల ఉద్యోగ పరతులను నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పాటుచేస్తుంది. ఈ వ్యవస్థను ఏవిధంగా ఏర్పాటుచేయాలనేది సవివరంగా వివరీకరించడమైనది. ఉత్పత్తికి సంబంధించిన వివిధ విషయాలలోనూ పారిశ్రామికులు గ్రామీణవర్గం సలహా అభిప్రాయాలు తీసుకోవాలి. విదేశీ పెట్టుబడికి సంబంధించి కూడా తీర్మానంలో ఒక క్లాజు ఉంది. విదేశ పెట్టుబడికి ఏ పరిశ్రమలలో ఎంత స్థానం ఇవ్వవచ్చును. అన్న విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుంది; సాధారణంగా ఏ పెద్ద పరిశ్రమలలోనూ విదేశీ పెట్టుబడిదారులకు ప్రధాన స్థానం ఇవ్వబడదు. కంట్రోల్సు వాటాలలో అధికభాగము, భారతీయుల చేతుల్లోనే ఉండేట్లు చూస్తారు. కాని కొన్ని ప్రత్యేక సందర్భాలలో, ఈ నియమాన్ని ఉల్లంఘించడానికి ప్రభుత్వానికి అధికారం ఉంటుంది; అయితే జాతీయ శ్రేయస్సుకు అవసరమని తోచిన సందర్భాలలోనే ఈ నియమాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తుంది."

వేలం ప్రకటన

అనంతపురము మునిసిపాలిటీ

అనంతపురము మునిసిపాలిటీవారి స్వాధీనములో నుండు ఎద్దర్లు కాపలా సేవను కోలు, సినిమాలు, నాటకములు మొదలగు ప్రజల వినోదప్రదర్శనములకొరకు గత 1948—49 సంవత్సరము కొరకును పునఃబహిరంగముగా 1948-వ సంవత్సరము యేప్రిల్ నెల 12-వ తేదీ సోమవారము ఉదయము 9 గంటలకు అనంతపురము మునిసిపల్ ఆఫీసులో వేలము జేయబడును.

వేలము మరత్తుం కోరువారు మునిసిపల్ ఆఫీసులో కాపీ 1-కి రు 1-0-0 చెల్లించి పొందవచ్చును.

(సం) పి నాగభూషణనాయుడు,
కమీషనరు, అనంతపురం మునిసిపల్ ఆఫీసు.

నోటీసు

కర్నూలు జిల్లా జడ్జి కోర్టులో
సి. పి. నెం. 86/48.

అర్జిదారులు: (1) కె. వి. కృష్ణరావు, (2) కె. వి. శేషగిరిరావు, (3) కె. జాగేశ్వరరావు మరియు (4) కె. వాసుదేవమ్మ

చనిపోయిన కె. వెంకటసుబ్బరావుకు

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ, సేవింగ్స్ బాంకు, ఎంపైరు ఆఫ్ ఇండియా, యీ కంపెనీలవల్ల రావలసిన రూ 7856-7-0 లు అర్జిదార్లకు చెందు నిమిత్తము వార్సు సర్టిఫికెటు యిప్పించవలసినదిగా కోరి అర్జీదారులు కాబడి వాయిదా 12-4-1948 తేదీకి వేయబడినది. ఆక్షేపణలు గలవారు తెలుపుకోవలసినది.

కర్నూలు 3-4-48. } పి వెంకటరెడ్డి, అర్జిదార్ల వకీలు.

నోటీసు

విశాఖపట్టణము డి॥ ముం॥ కోర్టులో
O S 222/1948. I. A. 48/1948.

వాది: ఇరుం బీబీ.

ప్రతివాదులు: అబ్దుల్ జలీల్ వగైరా.

ఈ నంబరులో ప్రిలిమినరీ డిక్రీ A షెడ్యూలు దాఖలా ఆస్తిని 8 వాటాలు చేసి 2 వాటాలు వాదికి యిప్పించుటకుగాను కమీషనరును నియమించి నంపకం చేయించి వాదికి యిప్పించగోరి పిటిషను దాఖలుచేసినందున ఆక్షేపణ వుంటే 16-4-1948 తేదిన పగలు 10 గంటలకు హాజరై మనవి చేసుకోవలెనని ప్రకటనచేయడమయినది.

M R. R Madhava Rao Naidu,
1-4-48 Advocate, Vizagapatam.

ప్రకటన

గుంటూరు జిల్లా, వట్టిచెఱుకూరు గ్రామములోని, మా గుంటూరు అన్నసత్రము కు హక్కుభుక్త అనుభవములో గల్గిన పట్టా నెం 724 రు డి. నెం 172 రు దాఖలా 29 యకరములు మాగాణి పొలమును (చెఱువు, భూమితో సహా) సు 1358-వ ఫసలీ మొదలు సు 1862-వ ఫసలీవరకు అనగా 5 సంవత్సరములు వాయిదాకు కవులకు ఇవ్వబడును. గాన కావలసినవారు ప్రతిసంవత్సరము ఫసలాయము క్రింద ఎన్నిబస్తాల ధాన్యము, గుంటూరు అగ్రహారములోని మా గుంటూరు అన్నసత్రమునకు చేర్చి యివ్వగలరో యీ నెల 25-వ తేది లోపల ఈ క్రింద సంతకము చేసిన వారికి సీల్డు టెండర్లు దాఖలు చేసినా నవలయును. టెండర్లు 29-4-48-వ తేది సాయంత్రము 4 గంటలకు తెరువబడి యెక్కువ ధాన్యము బస్తాలు చెల్లించు టెండరుదారు అంగీకరింపబడును టెండర్లు విప్పకాలములో దాఖలు చేసిన టెండరుదారు లందరు హాజరు కావలెను. ఒప్పుకోబడిన టెండరుదారు, తమకు కోరే యెడలో సరి మరుకాధాన్యము పదరు టెండరుదారు యొక్క స్వంత స్థిరాస్తి హామీగా మాకు యివ్వవలెను.

N. B:—అవసరమైన, కవులు మరుతులు ముందుగా తెలుసుకొనవచ్చును.

తెల్లాకుల పాలయ్య,
కార్యదర్శి, గుంటూరు అన్నసత్రము,
గుంటూరు

ఎన్. నారాయణ్ దాస్
న్యూ సిల్క్ స్టోర్
184-185 వీరరాజ వీధి, మదరాసు.

N. NARAINDAS
NEW
SILK STORE

కొనుగోలుదారులను సంతోష హృదయులు జేయుటకై తెరువబడినది.

* బెంగాల్ ప్రింటెడ్ పిల్కు చీరలు రు. 25-4-0 నుండి.
* కోయంబత్తూరు, సేలం చీరలు 30% తగ్గింపు నుండి.
* మెట్రైడేడు షంగు గజం 1-కి రు 1-8 నుండి.

ఇవి కొన్నిమాత్రమే. ఇతరమైనవి అనేకం గలవు.

ఈ పత్రికని చిన్న పాపుకువచ్చి కొనరంలో ఆనందాన్ని పొందండి.

ప్రొపైటరు: ఎన్. నారాయణ్ దాస్‌గారికి మద్రాసు పట్టణంలో 30 ఏండ్ల అనుభవం వుంది
—మీ రాశని నెయ్యడుతో—కాదూ?

అలెగ్జాండ్రియాలో పోలీసుల సమ్మె: సైనిక చర్యలలో 20 మంది మరణం

నగరమంతటా గృహదహనాలు, లూటీలు

కైరో, ఏప్రిల్ 5: ఈజిప్టులోని ద్వితీయ ప్రధాన నగరమైన అలెగ్జాండ్రియాలో ఇవాళ పోలీసులు సమ్మె చేయడం మూలంగా నగరమంతటా సంక్షోభాలు చెలరేగి గృహదహనాలు లూటీలు ప్రాణనష్టము వివరీతంగా సంభవించినై. పోలీసులకు సైనికులకు జరిగిన సంఘర్షణలో కనీసం 20 మంది అయినా మరణించి ఉంటారనీ, 100 మందికి పైగా గాయపడ్డారనీ అంచనా వేయబడింది.

నగరంలో శాంతి భద్రతల రక్షణార్థం రమారమి 5 వేల మంది సైనికులను కావలా పెట్టడం అయింది. రాత్రి కర్ఫ్యూ విధించారు.

సంతి సందర్భాలను స్వయంగా తెలుసుకోడం కోసం ప్రధాన మంత్రి నాక్రాషీ పాషా కైరోనుంచి అలెగ్జాండ్రియాకు విమానంలో వచ్చాడు రాత్రి 7 గంటలు అయినతరువాత పీథుల్లో ఎవ్వరూ తిరగరాదనీ, సైనికులకు కర్ఫ్యూను ఉల్లంఘించినవారిని కాల్చి వేయడానికి అధికారం ఇవ్వబడిందనీ, నాక్రాషీ చెప్పాడు. ప్రభుత్వవర్గాలు ఈ సమ్మెను గురించి చాలా ఆందోళనపడుతున్నవి. ఈజిప్టు పోలీసులు అనేక నెలలబట్టీ జీతభత్యాలు చాలవని ఆందోళన కొనసాగిస్తున్నారు గత సంవత్సరం అక్టోబర్‌లోనే సమ్మెజరిగి ఉండవలసింది; కాని ఆఖరి క్షణాన ఘర్షణరాజు స్వయంగా కలుగజేసుకొని సమ్మె ఉద్దేశ్యం విరమించుకోవలసి దరిద్రప్రజ్ఞ చేసినందువల్ల అప్పటికి అది తప్పిపోయింది.

పోలీసుల కోరికలను సానుభూతితో పరిశీలిస్తామని ప్రభుత్వం అనేక నెలల నుంచీ హామీలు చేస్తోంది. కాని గత రాత్రి కొందరు ఆఫీసర్లను సమ్మె ప్రేరేపిస్తున్నారనిచెప్పి ప్రభుత్వము బర్తరఫు చేయడంతో పరిస్థితి క్షీణించి, పోలీసులు వెంటనే సమ్మెచేయడానికి నిర్ణయించుకున్నారు.

సైన్యం అలెగ్జాండ్రియాలో పరిస్థితి పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చిందనీ, లూటీలను దోమ్మాలను తుదముట్టించడం అయిందనీ, శాంతి భద్రతల రక్షణాధికారి మూర్ఫీబే నేటి రాత్రి ప్రకటించాడు కొంత కొంత మంది పోలీసు ఆఫీసర్లు సమ్మె చాలించుకొని పనిలో ప్రవేశించుట్లు కూడా వార్తలు వచ్చినవని అతడు అన్నాడు. అలెగ్జాండ్రియాలో ఉన్న పోలీసు బలగం అంతా సమ్మె కట్టింది. కైరోలోనూ దాదాపు నాలుగు వందల మంది పోలీసు ఆఫీసర్లతో మాత్రం సమ్మె ప్రారంభమైంది. దరిమిలాను సాధారణ పోలీసులు కూడా క్రమేణ చేరిపోవడంతో సమ్మెదార్ల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోవడం మొదలెట్టింది. మొత్తంమీద కైరోలోంతటా కలిసి సమ్మెచేసిన వారి సంఖ్య 4000 కన్నా ఎక్కువ ఉంటుంది.

సమ్మెదార్లు పాల్గొనిన దరువు కొందరు ఫలితంగా అలెగ్జాండ్రియాలో కనీచోట్ల ఆకాశం ఎరుపు మంటలు ప్రజ్వరిల్లినట్లు కనుపించాయి. అలా పొగలో నిండిపోయి ది పోలీసులకు వారి పానధూపాలు వరుసగా పైకులో అనేక చోట్ల సంఘర్షణలు జరిగినవి.

విలాస వస్తువులమ్మే పెద్ద పెద్ద విశాలమైన దుకాణాలన్నీ రూమెఫ్ సే బజారులో ఉన్నవి. ఇక్కడ దుకాణాలన్నీ పగలగొట్టి లూటీదార్లు సరుకు పరంజా చాలా వరకు తంతా దోచుకు పోయినారు, అనేక మంది విదేశీయుల ఇళ్లల్లో చొరబడి, గృహస్థులను జడిపించి ఆభరణాలు సొమ్ము ఎత్తుకుపోయినారు.

మొట్టమొదట సమ్మెదార్లు, అలెగ్జాండ్రియా ప్రధానవీధిలో ఉన్న ఒక 10 అంతస్తుల గ్రాండ్ హోటల్ నుంచి, కాల్పులు ప్రారంభించారనీ, ఈ కాల్పులు సాగించినవారు కమ్యూనిస్టులే అయిఉంటారని గట్టిగా అనుమానం తోస్తున్నదనీ, అలెగ్జాండ్రియాలోఉన్న ఒక ప్రధాన పైరాధికారి చెప్పాడు రేవుప్రాంతంలో సమ్మెదార్లు పోగై అక్కడఉన్న కార్యాలయాలమీదికి వెళుతున్న దినపత్రికలు విసిరి, కట్టడాలన్నిటిని భస్మీపటలం చేశారు. రేవుప్రాంతంలోనూ ఇంకా ఇతర చోటులలోనూ ఇప్పటికీ ఉండీ ఉండీ తుపాకి కాల్పుల చప్పుడు వినిపిస్తూనే ఉన్నది మహమ్మదాలీ చౌక్‌లో సమ్మెదార్లు రాళ్లు విసరడం మొదలెట్టేసరికి, సైనికుల కాల్పులు జరపవలసివచ్చింది. అగ్నిశిక్షా శకటాలు నీటిగొట్టాలను ఆయుధాలుగా ప్రయోగించి జనంమీదికి కుంభధృషిగా నీటిధారలు కురిపించడం మొదలెట్టినై విద్యార్థులూ సమ్మెదార్లు "ప్రభుత్వం మారాలి" "నాక్రాషీపాషా ముర్దాబాద్" అని అరుచుకుంటూ ప్రదర్శనలు చేశారు. చాలాచోట్ల గోడలమీద నినాదాలు వ్రాశారు: "నాక్రాషీతల కొట్టివేయాలి"; "ఫరూక్, నహాస్ జిందాబాద్" (నహాస్ ప్రతిపక్షమయిన వఫ్ఫీ పార్టీ నాయకుడు).

నగరంలో వాడుకు సినిమాశాలలు తగలబడినవి. మహర్రంచేరువ ఉన్న ఒక సిగరెట్ కార్ఖానాయిరాద సమ్మెదార్లు దాడి చేశారు. కైరోలోమాత్రం ఇలా పరిస్థితి చెయిదాటిపోలేదు.

ప్రాంతీయ సేన

ఆరంభ చర్యలు పూర్తి అయినవి

శాసనసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: ప్రాంతీయసేన నిర్మాణము కు సంబంధించిన ఆరంభ పనులన్నీ పూర్తి అయినట్లు అధినివేశ శాసనసభలో ఆచార్య రంగాగారి ప్రశ్నకు సమాధానంగా రక్షణశాఖా మంత్రి సర్దార్ బల్దేవ్ సింగ్ గారు చెప్పడించారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వనిర్ణయం కొద్దిరోజుల్లోనే ప్రకటిస్తామని కూడా సర్దార్ బల్దేవ్ సింగ్ చెప్పారు. "ఈ సేన ఖర్చును అధినివేశ ప్రభుత్వమే భరిస్తుంది. దీనిపై అమ్మాయిషీ కేంద్రప్రభుత్వానికే హోమ్ గార్డు ఖర్చును పూర్తిగా రాష్ట్రప్రభుత్వాలే భరించవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఎట్టి సహాయం చేయదు." అని కూడా వీరు స్పష్టంచేశారు.

ప్రధానామాత్య పదవికొరకు అధ్యక్షస్థానంనుండి విరమణ

చాంగ్ కైషేక్ నిర్ణయంపై చైనా రాజకీయవర్గాల అభిప్రాయం



నాంకింగ్, ఏప్రిల్ 5: తాను తిరిగి చైనా అధ్యక్షుడిగా నిలబడనని చాంగ్ కైషేక్ విస్పష్టంగా ప్రకటించినందువల్ల ఆయన అనంతరం ఎవరు అనే విషయంపై చైనా రాజకీయ వర్గాలలో విపరీతంగా ఊహాగానం జరుగుతూన్నది. చైనాకు వ్యతిరేక, జ్ఞానోత్పత్తి అయిన డా॥ హూషి చైనా అధ్యక్షుడు కావచ్చునని అధికారి సంఖ్యాకులు అభిప్రాయపడుతున్నారు.

జనరలిస్సిమో చాంగ్ కైషేక్ రాజకీయ రంగమునుండి విరమించడం అపరిహార్యమని వారు నూతన ప్రధానామాత్యుడవుతాడని స్వీకరిస్తారని విమర్శకులు భావిస్తున్నారు. నిన్న తన నిర్ణయమును ప్రకటిస్తూ చాంగ్ కైషేక్ అధ్యక్షుడు పదవి ఊడిపడిన అర్హతలంటూ కొన్నింటిని పేర్కొంటాడు. ఆ అర్హతలగల వ్యక్తి కిమింతాంగ్ చైనాకు ఒక్క డాక్టర్ సిన్ మాత్రం ఉన్నారని అందరూ అంటున్నారు. చాంగ్ నిర్ణయంవల్ల చైనా రాజకీయపరిస్థితులలో ఎలాంటి మార్పూ రాలేదు. నాన్‌కింగ్ స్థితి పూర్వం లాగానే ఉంది. కాని చాంగ్ కైషేక్ కు తిరిగి అధ్యక్షుడు కూడించాలని కిమింటాంగ్ పక్షస్థులు ఇప్పటికిరకు ఆశపడుతున్నారు. జాతీయ కాపరిభక్షుల తలపులు కాలువుగా కాలుచాంగ్ కైషేక్ అధ్యక్షుడుకాకపోటుచేస్తామని పిల్లడించారు. కిమింటాంగ్ పక్షంలోని మిత్రవారులు మాత్రం చాంగ్ నిర్ణయం చైనా ప్రజాస్వామ్యానికి శుభకరమని అంటున్నారు.

రేపు నాన్‌కింగ్‌లో ప్రారంభం కానున్న జాతీయసభ కార్యక్రమ సర్వసభ్యులు నేడు 85 మంది పక్షాలలో ఒక అధ్యక్షపీఠమును జాతీయ సభ ఎన్నుకొనవలసి ఈ ఎన్నిక సభ బహిరంగపరచబడుతుంది.

కలకత్తా కేంద్ర ప్రభుత్వోద్యోగులసమ్మె

నాల్గవనాడు 137 అరెస్టులు

కలకత్తా, ఏప్రిల్ 5: కలకత్తాలో జరుగుచున్న కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెలో చేరు ఉద్దేశ్యమును తెలిపినవారు అట్లు ప్రకటపూర్వకముగ ప్రకటనలలో సంతకములు చేసి, ఇట్టి ప్రకటనలలో సంతకములు చేయనిరాకరించినవారు, లేదా సమ్మెలో పాల్గొన్నవారు పట్టుబడు చేయబడిరి.

నేడు, సమ్మెదార్ల సంఖ్య 137 అరెస్టులు జరిగెను. వీరిలో 10 మంది పిక్కెటింగు చేసినవారు అరెస్టు కాబడిరి. తక్కినవారు కార్యాలయములలో నుండి పంపేశారు మానివారు, అన్నము మానినవారు దినాంతమున గారు కార్యాలయములను వదలి వెళ్లవలసిరాలేదు. నేడు ఉపవసించిన వారి సంఖ్య 22 అని, వారిలో 4 గురు స్త్రీలని అధికారులు తెలిపిరి.

ప. బెంగాల్ ప్రభుత్వప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 5: ప. బెంగాల్ ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించియున్నారు:—

"కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె కాల్పనవారము (సోమవారము) 6 ఎస్పు నేడు కొనసాగుచున్న కార్యాలయము ప. బెంగాలు అకౌంటెంటు జనరలు కార్యాలయము, కోల్ కమిషనరు కార్యాలయము చర్చిలేన్ నందలి సెంట్రల్ సేమనరీ కార్యాలయము, టెలిగ్రాఫ్ చెక్ ఆఫీసు, ఇనుము, ఉక్కు కంట్రోలు కార్యాలయములు ఉద్యోగులమాత్రము సమ్మెచేసిరి. ఆఖరున పేర్కొనబడిన కార్యాలయము మూడురోజులనుండి మూసివేయబడి యుండెను. ఈ కార్యాలయములలో 4 గురు స్త్రీలు 18 మంది పురుషులు అన్నమానిరని చెప్పుచున్నారు.

సమ్మెదార్ల ప్రకటన

కేంద్రప్రభుత్వ ఉద్యోగులు సంఘ కార్యాచరణ సంఘమువారు ఒక ప్రకటన గావించుచు సమ్మె విస్తరించుచున్నదని ఇంకా యెక్కువమంది సమ్మెలో చేరుచున్నారని మొత్తము 214 ఉద్యోగులు వీరిలో నలుగురు స్త్రీలు, వెయిలలో అన్నము మానివేసిరని చెప్పుచున్నారు. అన్నము మానినవారికి శాంతియుతముగా పిక్కెటింగు చేసినవారికి సెస్పెన్షన్ ఉత్తరువు, బర్తర్పు ఉత్తరువులు బాహాటంగా వచ్చినవని, నిర్బంధ విధానము కాలాటికి హెచ్చుచున్నదని చెప్పుచున్నారు. (అ. ప్రె)

జమీందారీలలో శిస్తు తగ్గింపు

రెవెన్యూ మంత్రి ప్రకటన

నెల్లూరు, ఏప్రిల్ 5: మద్రాసు ప్రభుత్వ రెవెన్యూ మంత్రి గౌ॥ కళా వెంకటరావు గారు, ఎల్. కుబ్బారావుడ్డి (ఎం.ఎల్.సి), బి. వి. రెడ్డి సుబ్బారెడ్డి, వగైరా కోదండరామిరెడ్డిగార్లతో కలిసి నిన్న ఉదయం నెల్లూరు పేటకు వచ్చిరి. అక్కడ కలెక్టరాఫీసులో జరిగిన బహిరంగసభలో కళావెంకట్రావుగారు ఉపన్యసించుచు తాను ముఖ్యముగా నెల్లూరుజిల్లాలో పర్యటనచేయుట, జమీందారీ రద్దుబిల్లు, శిస్తు తగ్గింపుబిల్లుల సవరణలలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక న్యాయస్థానములు ఏ మేరకు సమర్థవంతముగా పని యగునో పరిశీలించుటకే యానిచెప్పిరి. శిస్తు తగ్గింపు బిల్లు జమీన్ రైతులకు లాభకారి కాగలదో లేదో రెవెన్యూ మంత్రి రు వివరించి తెలియజేసిరి. తర్వాత రెవెన్యూ మంత్రిగారు జమీన్ రైతు కష్టములను పూర్తిగా తెలుసుకొనిరి. మంత్రిగారు అడవి ప్రాంతములకు వెళ్లి అక్కడి ప్రజల పరిస్థితులను తెలుసుకొనిరి. అక్కడనుండి మంత్రిగారు రాత్రి నెల్లూరు చేరుకున్నారు. మంత్రిగారి గౌరవార్థము జమీన్ రైతుమిత్రులు ఏర్పాటుచేసిన అల్పాహారము ఏర్పాటు చేసిరి. స్థానిక రవాణాదారులు గొప్పగా ఉదయం రాజకీయ బాధితుల సభ జరిగెను. తర్వాత రెవెన్యూ మంత్రిగారు మిగిలిన జమీన్ ప్రజలకు పరిశీలించుటకుగాను వెళ్లిరి.

గాంధి జాతీయ స్మారక నిధి వసూళ్లు

ఢిల్లీ సభలో కార్యక్రమ నిర్ణయము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: జాతీయ వారప్రారంభ దినమగు రేపు దేశమందంతట గాంధి జాతీయ స్మారకనిధికి ద్రవ్యము వసూలుచేయు కృషి ప్రారంభింపబడును ద్రవ్యము వసూలుచేయుటకొరకు కార్యక్రమము తయారుచేయుటకై నిన్న ఢిల్లీ పురప్రముఖులు ఒక సభగూడించిరి. ఈ సభకు ప్రధాని పండిత నెహ్రూగారు విచ్చేసిరి. కేంద్రసంఘ కార్యదర్శి ఆచార్య కృపాలానీగారు రుపొందించుచున్న వ్యక్తులు, సంస్థల కనీసము, పన్ను విధింపదగిన వదిరోజుల ఆదాయము నిర్బంధముగా చెల్లింపవలెనని కోరుబడుచుండిరనిరి కొన్ని రకములైన విరోధములద్వారా ద్రవ్యము వసూలు చేయుటను నిరుత్సాహపరుపవలెనని యాయన చెప్పెను. ఇట్లనుటవల్ల సినీమాలు, నాటకాలలో మున్నగునవి వదిరోజుల ఆదాయమును నిధికి ప్రత్యేకింపవలసిన అర్థమగుచున్నది, అని తాత్పర్యమిగాను ప్రత్యేక పద కృనలుగా వింపరాదని అర్థమని ఆయన చెప్పెను. విరోధములద్వారా ద్రవ్యము వసూలు చేయుట పండితోచితమగుదని, ఇట్టివద్ధతిని గాంధిమహాత్ముడే ఆమోదించియుండెడివాడుకాదని ఆయన చెప్పెను. సభవారు 40 ఉపసంఘములు నేర్పరిచిరి. ఈ ఉపసంఘములు వివిధ వ్యాపారములు, వృత్తులయందలి వారినుండి ద్రవ్యము వసూలు చేయును. జ్ఞాపకార్థమైన రసీదులను ముద్రించుచున్నారు. వీనిని దేశమందంతట పంచుటకు కొంతకాలము పట్టును. కార్మికులు, లభ్యము కాకున్నచో కార్మికులకు రసీదులిచ్చి తమ కార్యాలయములయందలి ఉద్యోగులను డి ద్రవ్యము వసూలు చేయనలసినదిగా యాయనలు కోరిరి.

ప్రధాని పండిత నెహ్రూ గారు సభలో ఉపన్యసించుచు తాము ప్రయోగపడు మైనపరికి పూనుకొనరని, అందుకు మహాతర పైనకృషి అవసరమని చెప్పిరి. ఢిల్లీ పౌరులను, యావద్భారత దేశ ప్రజలను ఈ కృషికి తోడ్పడి పుష్కలముగా ధనము పంపగోరి దరసుట కెట్టి పండియమును పిదరిరి.

అనేక వ్యాపారసంస్థలు, కర్మాగారములు ఉద్యోగులు పక్షమున కొంత తమ ద్రవ్యము వసూలుచేసి, తరువాత వాయిదాల మీద గానిని వసూలుచేయుటకు అంగీకరించిరి. ఢిల్లీ పౌరులు చెల్ల ఈ కర్తవ్యమని ఆకలులు చదరము ఆరి చెల్లడింపబడును. గాంధి జాతీయ స్మారకనిధికి పంపు చెక్కుల నన్నిటిని ప్రధానుచేసి పంపవలెను. (ప్రె)

ఉద్యోగములలో ప్రత్యేకప్రాతినిధ్యము

బొంబాయి, ఏప్రిల్ 5: ప్రభుత్వము రాష్ట్ర ఉద్యోగములలో వెనకబడిన వర్గములకు, ముస్లిములకు, హరిజనులకు కొన్ని స్థానములు ప్రత్యేకించవలెనని అనధికార తీర్మానమునుగురించి ప్రసంగించుచూ అన్నివిధములైన కులభేదములను మట్టుపరచుటకు ఆటంకానివలెనను నిర్మూలించుటకు ప్రభుత్వం చాలా ఆతురతతో నున్నదని బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో తెలిపెను ఈ తీర్మానము ను అమలు జరుపుట సాధ్యమే కాదనెను. అంటరానితనమును నిర్మూలించదలచినది కాబట్టి ప్రభుత్వము హరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెడునిరి ఈమాటిని విన్నమీదట ప్రతిపాదకుడు తన తీర్మానము ఉపసంహరించుకొనెను.

వాషింగ్టన్‌లో మహాత్ముని స్మారకచిహ్నస్థాపన సమస్య

పదిలక్షల డాలర్ల నిధి-ద్వారా ప్రత్యేక సభాభవన నిర్మాణం జరిగే సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 5: వాషింగ్టన్‌లో మహాత్మాగాంధి స్మారకచిహ్నం నిర్మాణ ప్రతిపాదనను ఇండియాలీగ్ అధ్యక్షుడు జె. జె. సింగ్, గారు అమెరికా విశేషాధికారులతో దక్షిణ ఆసియా వ్యవహారాల సహాయకుడు కేమండ్ హేర్ బలపరచగా ప్రసంగించారు.

స్మారకచిహ్నం విషయమై శాసనసభలో ప్రతిపాదింపబడిన తీర్మానంపై ఉపసంఘంలో పాల్గొన్నారు. జె. జె. సింగ్ గారు, ఈ విధంగా తెలియజేశారు:

"కనకు ఏర్పడే స్మారకచిహ్నమైనా కేవలం అలంకార ప్రాయమైనదిగా గాక, ప్రజోపయోగకరమైనదిగా వుండాలన్నది మహాత్ముని జీవితవాదము. అంచేత స్మారకభవనంగానాని ఉపన్యాస స్థలంగానాని, లేదా విద్యావ్యాప్తికి ఉపయోగపడే సంస్థగా నిలుపు ఒక భవననిర్మాణం తగిన స్మారకచిహ్నమవుతుంది."

ఇదివరకు శాసనసభలో ప్రతిపాదితమైన తీర్మానంలో ఈ విధంగా పొందుపరచారు: "మహాత్ముడు భారతదేశ స్వాతంత్ర్యానికి, మహాత్మాగిరవలె మృతిచెందాడు. శాంతిసాధన విషయంలో స్వార్థరహితంగా జీవితాన్ని అంకితం చేయడమంటే ఏమిటో తన జీవితపర్యంతమూ ఒక్క భారతదేశ ప్రజలకేగాక, ఇతరదేశాల ప్రజలకుకూడా బోధించాడు. ఆయన దీక్షాసంకల్పములవల్లనే భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన పూర్వస్వాతంత్ర్యత్రిత్వ సమస్యను ముగించింది మానవచరిత్రలో ఆయన ప్రభావం అమోఘమైనదన్నది నిర్వివాదాంశం కాబట్టి ఇట్టి మానీయునికి రెండు సంవత్సరముల లోపుగా ఒక స్మారకభవన నిర్మాణాన్ని ఇండియాలీగు, అమెరికనులకలసి పూర్తి చేయాలని తీర్మానించబడుతున్నది."

డెమొక్రాటిక్ పార్టీ శాసనసభ్యుడు ఇమాన్యుయల్ సెల్లర్ కూడా ఉపసంఘం ఎదుట తన అభిప్రాయాలను వ్యక్తపరిచాడు. సెల్లర్ రాయిటర్ విలేఖరితో స్మారకచిహ్నం విషయమై ఈ విధంగా తెలియజేశాడు. "ఇట్టి స్మారకచిహ్నాన్ని స్థాపించిట్లయితే, ఉభయదేశాల సంబంధాలు దృఢతరం కావడానికి దోహదపడుతుంది. అంతేకాక గాంధిజీ ఎడలను, ఆయన సిద్ధాంతాల ఎడలను అమెరికనులు తమకున్న గౌరవభావాన్ని వ్యక్తీకరించడానికి సైతం దోహదపడుతుంది. మహాత్ములు జరపడానికి విద్యార్థులు భారతదేశాన్ని గురించి తెలుసుకోడానికి ఉపయోగపడే ఒకప్రభావకరమైన సర్కి వసమే ఉపయోగపడునని నా అభిప్రాయం. ఇట్టి స్మారకచిహ్నం మహాత్ముని అభిమానానికి అనుగుణముగా కూడా వుంటుంది" కేమండ్ తన అభిప్రాయాలను ఈ విధంగా తెలియజేశాడు:

"ఈ స్మారకచిహ్నం మహాత్ముని ఉన్నతాశయాలకు యోగ్యమైనదిగా ఉపయోగకరంగా వుంటుంది. గాంధిజీ మరణించినప్పుడు ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంతర్మంత్రి మార్షల్, రక్షణశాఖ కార్యదర్శులు పాల్గొన్న ఏకగ్రీవాభిప్రాయాల వల్లనే మహాత్ముడు అంటే అమెరికన్ ప్రజలకు ఎంత భక్తి గౌరవాలు వున్నదీ స్పష్టపరచినవి. ఇదం నిర్మించదలచిన స్మారకచిహ్నం పూజనీయుడైన గాంధిజీకి, ఆయన మానవాళికి ప్రసాదించిన ఉత్తమ ప్రేమా స్వాతంత్ర్యాలకు సందర్భమై నిలవగలదు."

ఇక అమెరికా భారతదేశాల చిరకాల సత్సంబంధాలకు ఉత్ప్రేరకచిహ్నమవుతుంది"

జె. జె. సింగ్ ప్రకటన

వాషింగ్టన్‌నుంచి న్యూయార్కు తిరిగివచ్చిన జె. జె. సింగ్ గారు రాయిటర్ విలేఖరితో ఈ విధంగా అన్నారు. ఉపసంఘ సభ్యులు అపూర్వమైన ఉత్సాహాన్ని చూపించారు. సభ్యులభావాలను శ్రద్ధగా పాటుభూలితో విన్నారు. ఉపసంఘంలో వున్న మహిళా సభ్యులు గాంధిజీ గుణగణాలను, ఆయన జీవన్ను శ్లాఘించారు. స్మారక చిహ్నం స్వరూపంలో వుంటే బాగా వుంటుందని తెలుపుకోవాలికి ఆతృత పడుతున్నారు. పిల్లలోనుంచి 'మాన్యుమెంట్' అనే మాటను తొలగించి 'మెమొరియల్' అనే మాటను చేర్చారు. దాన్నిబట్టి స్మారక భవన నిర్మాణమే బాగా వుపయోగపడుతుంది. ఇంకా ఏవిధమైన అభిప్రాయాన్ని తీయారు చేయలేదు. 10 లక్షల డాలర్ల నిధిని సేకరించడ మవుతుంది."

మదరాసు ధరలు

మద్రాసు, ఏప్రిల్ 6

నేతసెనగ: (531 నా 1-8 ఎస్పు కొత్తా నిడ్డంగులు) కెంపిన్ (సేల్స్‌టాక్సు తోసహా) రు 187-8 0, 140 అభిషుద్ధ

[illegible] (టాలోర్) (సేల్స్‌టాక్సు చేరా) రు 295 0-0 (గ్యారంటీ)

అవిడం అజారుకెంపిన్ ఎక్సెల్లర్ కర్ ఇంగ్లీషుకాంతి 500 కాసులు గలది రు. 250-0-0

[illegible] (32 కాసు గల దస్తా) రు. 20-4-9 20-17-9

బంగారు-వెండి నేతి సుధాన్నం 3 గంటలు ఎరగక 1-8 ఎస్పు కొత్త అల్యూమినియంతో పాటు నెల 74-4-0 [illegible] 114-4-0 [illegible] 112-8-0. నీతుపెండి తులం 100-8 (రెకి) 74 0-0 తులం వెండి 1-8 1-12 0

మద్రాసులోహవుమార్కెటు

ఇనుము కొయ్యమరచీలలు పిల్లింగు 1 కి అణాలు 14 నుండి రు 1-8-0 వరకు, ఇత్తడి నీటిబుర్రాయిలు ఒక్కొక్కటి ¼" రు. 2/- ¾" రు 2-8-0 నుండి రు 3-8-0 వరకు యం. యస్. చదరపు యిరుసులు (హండ్రెడ్ వెయిట్ 1 కి) రు 17-4-0 యం. యస్. గుండ్రని పట్టెలు ½" పైగా రు 17-4-0 ½" రు 17-7-0 3/8" రు 18-8-0 ¼" రు 21 (హండ్రెడ్ వెయిట్) మలాం రేకులు 10 జి. రు 21-8-0 24 జి. రు 22-4-0 26 జి. రు 24-15-0 (హండ్రెడ్ వెయిట్) లేదింగ్ పీపాకట్లు ¾" రు 22-4-0 ½" రు 54-12-0 హండ్రెడ్ వెయిట్ తులాంతీగెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రు 31-8-0 నుండి 44-4-0 మార్కతీగెలు 12 జి రు 89-0-0 హండ్రెడ్ వెయిట్ 1 కి యం యస్ గడియలు చీలలు ¼" 5/16" పొడవు 1 కి రు 1-12-0 3/8" రు 1-8-0 ½" 0-12-0 నుండి 0-14-0 కోణములు రేకులు హండ్రెడ్ వెయిట్ 1 కి 16-12-0 నుండి రు 17-12-0 ఆర్ యస్ చాచాకమ్మలు హండ్రెడ్ వెయిట్ 1 కి రు 16-12-0.

ప్రకటన

జెమినీవారి చంద్రలేఖ

విడుదలచేయు సందర్భమున తగిన ఏర్పాట్లు గావించుటకుగాను, ఈ నెల 7, 8 బుధ, గురువారములు క్రింది థియేటర్లలో ప్రదర్శనము లుండవు.

వెల్లింగ్టన్, స్టార్, క్రౌన్
—మదరాసు—

ఏప్రిల్ 9 నుండి చంద్రలేఖ

భారతప్రభుత్వము
డిస్పోజల్సు
వేలాంపాటకు

వేదిక చిన్నక్కిట్లు, పందిమూటలు కలిపి సుక్కర్లు, ఎస్. & కె ఫుడ్డింగుల యొక్క వేలం అమ్మకము, మద్రాసు. పోర్టుసెట్ జాబితాలోని స్టేషన్ పక్కన డిపో వద్ద 12-4-48 తేది ఉదయము 11 గంటలకు జరుగును. ఆఫీసు పోరూములో కాంపిల్సు చూడవచ్చును.

వేలముదారులు :—

మెసర్సు చారి & కో, మదరాసు.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు)
పదాల్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్, మదరాసు

సత్కాలక్షేపానికి
మోవి
రంజాలు

రెండేళ్ల నిండా పదిరూపాయలు.
49, Mukathal St, Madras 7.

అమ్మకము

రోజ్‌డాన్ ఫిల్టర్ ప్రెస్, అన్నిసైజులలోనూ కెల్లియం సాల్టింగులు, ఎలక్ట్రికల్ మోటారులు, ఆయిల్ ఇంజనులు, పంపు సెట్లు, ఎం. ఇ. ఎం. కెల్లింగు, ఫ్లోట్ స్విచ్‌లతో డోమెస్టిక్ పంపు సెట్లు స్టాకులు నుండి దొరకును.

వివరములకు:—

SHANKAR TRADING CO.,
33, Mukar Nallamuthu Street,
Madras.

మద్రాసు గవర్నమెంటు
ఎలక్ట్రిసిటి డిపార్టుమెంట్
దిగువమాపిన స్థలములవద్ద అయా
బిల్డింగులు కట్టుటకు 7-5-48 తేదీ సాయంత్రం 8 గంటల లోపల యీ ఆఫీసుకు చేరునట్లు తెరువ సంతకముదారుచే సీల్డు టెండరు కోరబడుచున్నవి.

(1) రాజమండ్రిలో యీడిపార్టుమెంటు యొక్క కబ్ స్టేషన్ కాంపౌండులో కంట్రోలు, మరమ్మతుల యీటి నిర్మించుట, (2) గూడలు (కృష్ణజిల్లా సమీపం) వద్ద హైడ్రో పవర్ స్టేషన్ కాంపౌండులో ఒక బాకు అసిస్టెంటు ఇంజనీర్సు ఆఫీసు, టెలిఫోన్ వైండింగ్ షెడ్డు మరియు ఒక బ్లాకు టెస్టింగ్ లాబొరేటరీ షెడ్డు నిర్మించుట.

పై (1) (2) లకు వరుసగా రు. 4-0-0 లు, రు 1-8-0 యున్నూ, మరియు రు 6-0-0 లు, రు 2-0-0 యునూ తెరువ ఆఫీసులలో చెల్లించి టెండరు సెట్లు, మొత్తముల బిల్లు, పొందవచ్చును.

(a) తెరువ సంతకముదారు (b) సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆంధ్రావర్ సిస్టం, కృష్ణవాడ, (c) ఎక్జిక్యూటివు ఇంజనీర్, ట్రాన్సమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఏలూరు.

గడువు తేదీలోగా డిపార్టుమెంటల్ ఫారంలో పంపని టెండర్లు ఆలోచింపబడవు.

టెలిగ్రాములు : DUDUMENGER

సూపరింటెండింగ్ ఇంజనీర్,
టాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీం,
కాక్రేపాడు అప్‌లాండ్సు P. O.

50 కాని వ్యాపకపు అ. శ్రీ ప్రసు ... వెంకు రు 60/- నుండి రు 100/- వరకు తీసి మీద కాన్వాసర్లు కావలెను. ఎండిన కార్యాలయము 11 సిల్ ...

కుష్ఠు * బొల్లి

వర్ణ మారుమచ్చలు, సెగ, పదాయిన్యాలు, కాళ్లరంగుతిత్తి కాయిలాగు ... ఉచితం. ... రెడ్డి, ప్రాప్రయిటరు, వి. రెడ్డి & కో (రిజిస్టర్డు) ...

విప్పుపెట్టెలు
ఉంచినమనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు విప్పుపెట్టెలు కాకట్లలో దొరకును. కొలకి ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు

SOUTHERN INDIA
MATCHES MFG. CO.,
(Regd.) COIMBATORE.

Edited, Printed & Published by
S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras.

తూర్పు, పశ్చిమ బెంగాలు
దిగుమతి నిబంధనలు
కేంద్రశాసనసభలో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: తూర్పు పశ్చిమ బెంగాలు దిగుమతి నిబంధనల మూలమున హిందూ స్త్రీలకు ఎక్కువగా ఇబ్బంది పెట్టుచున్న మాట జమేనా అని శ్రీమతి రేణుకారాయ్ నేడు కేంద్ర శాసనసభలో ప్రశ్నించెను.

కాంది శేఖర శాఖామంత్రి కె. సి. నియోగిగారు సమాధానమిస్తూ తూర్పుపాకిస్థాను అధికారులు ప్రయాణీకులకు ఇబ్బందికరంగా ఉండే విధమున పరీక్షించుచున్నారని సమాచారం వచ్చినట్లు తెలిపిరి.

స్త్రీ ప్రయాణీకులను పరీక్షించుటకు స్త్రీ ఉద్యోగులను నియమించవలసిందని పాకిస్థాన్ అధికారులను కోరిరా అని అడుగగా ఈ విషయము, మరితర సమస్యలు కన్పేవారంలో కలకత్తాయందు జరుగు ఉభయ అధికారుల మంత్రుల సమావేశంలో చర్చకు రాగలదని శ్రీనియోగిగారు చెప్పిరి. పాకిస్థాన్ గవర్నరు జనరల్ వచ్చి వెళ్లిన తర్వాత పరిస్థితి బాగుపడి మరింత సౌహార్దాన్నయినా ఆయన మాటనిజమా అని శ్రీ లక్ష్మీకాంతం మైత్రా అడిగెను. పురుషులనే కాక స్త్రీలను అన్నిచోట్ల సంకటముల అధికారులు పోలీసు సేవలో గార్డునారితోడ్పాటుతో అవస్థపెడుతున్నారట నిజమేనా అని అడిగిరి.

ప్రస్తుతస్థితి తమకు తెలుసునని నియోగిగారు తెలిపిరి. అదంతే పాకిస్థాను గవర్నరు జనరలు రాకపోతే మని చెప్పుటకు వీలు లేదనిరి. వచ్చేవారకు సంప్రతింపులు జరుగనున్నవి కాబట్టి ఈవిషయమై ఇంకా చర్చించదగ్గదిగా.

హైద్రాబాదులో విమానాశ్రయ నిర్మాణం

హైదరాబాదు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంతో సంప్రతించకుండా విమానాశ్రయాల నిర్మిస్తున్నదన్నవార్త యథార్థమేనా అనీ, భారత ప్రభుత్వంతో సంప్రతించకుండా విమానాశ్రయాలు నిర్మించడం యథాతథపు ఒడంబడిక మరియులకు విరుద్ధమేనా అనీ, డా॥ బి. వి. కేస్కార్ పేరి ప్రశ్నకు ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లిఖితపూర్వకంగా ఈ సమాధానం ఇచ్చారు :—"మద్రాసు రాష్ట్రి పరిపాలనకు సమీపంలో హైదరాబాదు ప్రభుత్వం ఒక విమానాశ్రయం నిర్మించుకుంటుందని భారత ప్రభుత్వానికి వర్తమానం వచ్చింది. భారత ప్రభుత్వం నైజాంతో చర్చిస్తున్న విషయాంశాలలో ఇదికూడా ఉంది."

అమెరికా వద్ద
వెండి బదులు

ఆర్. కే. సిద్వాగారు వేసిన ఒక ప్రశ్నకు ఆర్థికమంత్రి షణ్ముఖంచెట్టిగారు ఇలా జవాబు చెప్పారు: "అమెరికా వద్ద యుద్ధ సమయంలో భారతప్రభుత్వం 22 లోట్ల 60 లక్షల ఔన్సుల వెండి బదులు తీసుకుంది. ఈ వెండిని యుద్ధం ముగిసిన తర్వాత తిరిగి ఇచ్చేట్లుగా ఒడంబడిక చేసుకోవడం జరుగుతుంది. అమెరికా వద్ద తీసుకొన్న వెండిలో కొంత భాగం నాణ్యాలు తయారుచేయడానికి ఉపయోగపెట్టబడింది. మిగతాది అమ్మకానికి పెట్టారు. అమ్మకానికి పెట్టిన వెండి అంతా సగటున తులం 127 రూపాయలకు అమ్మబడిపోయింది.

అమెరికాతో చేసుకున్న ఈ లావాదేవీవల్ల మనకు నష్టం తగిలేదీ లేదు లాభం వచ్చేదీ, ఇప్పుడప్పుడే తేలదు. వెండి అమ్మగా వస్తున్న డబ్బు కేంద్ర ప్రభుత్వఖాతాలో జమకట్టడం అయింది."

రా. స్వ. సేవాసంఘం
100 మందిపైగా విడుదల

మదరాసు, ఏప్రిల్ 5:—రాష్ట్రీయ స్వయం సేవక సంఘంవారిలో అరెస్టయిన వారిలో యితర రాష్ట్రాలందలి సంఘాలతో సంబంధంగలవారు సుమారు 20 మందిని తప్ప తక్కిన వారందరిని విడుదల చేయమని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ఉద్యోగుల మార్పు

రా. సా., పి. ఎస్. నారాయణరావుగారు, మదరాసు కమర్షలు టాక్సు ఆఫీసరుగా రాయప్పరెడ్డిగారి స్థానే నియమింపబడిరి.

పి. ఫజల్లాఖానుగారు, చిత్తూరు ట్రెజరీ డిప్టీ కలక్టరుగా నియమింపబడిరి.

హైదరాబాద్ సంస్థానములోని హైదరాబాద్, హింగోలీ, ఔరంగాబాద్, బాల్కా, పర్భనీ, కరంగల్లు, రాయచూరు, నాందేడ్, గుల్బర్గా కేంద్రములలో ప్రస్తుతమున్న కాంగ్రెసులు పంథ్యాదాదాపు రెండు లక్షలని తెలియచున్నది.

తి తమిళో మార్చి 31 వ తేదీన ట్రంక్ టెలిఫోను ఏర్పాటు చేయబడినది.

వీరేశలింగ శతవార్షికోత్సవం
డా॥ సి ఆర్. రెడ్డిగారి అధ్యక్షతను జరుగును

మద్రాసు, ఏప్రిల్ 5:

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు వీరేశలింగ శతవార్షికోత్సవ సంఘం తరపున ఉత్తరువులు విన్నవించుచున్నారు :—

ఏప్రిల్ 16, 17, 18 తేదీలందు శ్రీ వీరేశలింగంపంతులుగారి జన్మదినోత్సవం జయప్రదంగా జరుపుటకు మదరాసులో సంఘంవారు తగు కృషి చేయుచున్నారు. శ్రీమతి సరోజినీదేవిగారు, అస్వస్థతగా నున్నందున రాజాల కుండుటచే, డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపెదరు.

మొదటిరోజున ద. ఇండియాలోని ప్రముఖుల ఉపన్యాసములుండును. వీరేశలింగంపంతులుగారి జీవితవిశేషముల గూర్చి తెలుగు వారిని కోరియుంటిమి. రెండోరోజున తెలుగు సాహిత్యమీమాంస గూర్చి మూడు సమావేశములు ఏర్పాటు చేయబడినవి. ఆంధ్రోపన్యాసకులందు వంతులుగారిరచనలు చదువబడును. వారిని స్తుతించు పద్యములు చదివెదరు. మేరోక సభయందు ఆధునిక సాహిత్యరీతులగూర్చి తెలుగునాటకం ఏకాంకనాటకాలు, నవలలగూర్చి చర్చింపబడును. మూడో సభయందు, అచ్చుపని, ప్రచురణలు, గ్రంథాలయములు, నాటకరంగములు సినిమాలగూర్చి విమర్శ జరుగును ఇది దినమంతటి కార్యక్రమం.

అఖరిరోజున, స్త్రీలసమస్యలు, సంఘసంస్కారోద్యమములు, ఆంధ్ర దేశంలో సాంఘికజీవితం మూర్చగూర్చి చర్చించబడును.

తుదిభోజనంలో పాల్గొన ప్రముఖ గ్రంథకర్తలు పత్రికలు, వ్యాపకర్తలు ఆహ్వానింపబడిరి.

వీరేశలింగం పంతులుగారి వ్రాతలలో ముఖ్యమైనవి సుమారు వేయాపేజీల విషయం నిపుణుల సంఘం వారు పంచిరి. అవి త్వరలో ముద్రించుటకు తగు ఏర్పాటులు చేయబడుచున్నవి. ఉత్సవాలకు వసూళ్లు జరుపుచున్నవి. ధనము తగినంత వసూలయినచో ఆంధ్రవిశ్వవిద్యాలయమునందు వీరేశలింగం పంతులు పేట నొక ఉపన్యాసపీఠం ఏర్పాటు చేయదలచితిమి పంతులుగారి సేవను మెచ్చినవారు వారి కృషియందు దృఢమైన నమ్మకంగలవారు అనేకులుండియుండుదురు అటివారు ఉత్సవాలకు పోజరయి పాల్గొనుటకే క, ధనసహాయంగూడ చేయగోరెదము. చందా తత్సంబంధ బ్రాహ్మణ్యుగారు, ఆంధ్రజనసంఘ ధనములు, మదరాసు (1) అని పంపుచు

డా॥ జకీర్ హుసేన్‌గారి రాక

వినయాశ్రమం, ఏప్రిల్ 2: డా॥ జకీర్ హుస్సేన్‌గారు మొన్న పాయకాలం మదరాసునుండి యిక్కడకు వచ్చిరి. వీరితోపాటు ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు కూడ వచ్చిరి. సాయంకాలం శాంతినికేతనమునకు విశ్వవిద్యాలయమునకు జరిగెను. శ్రీనొల్లపూడి సీతారామశాస్త్రిగారు అధ్యక్షతవహించిరి. శాస్త్రిగారు స్వాగతమొసంగుచు వినయాశ్రమము గురించి, విశ్వవిద్యాలయమునుగురించి జకీర్ హుస్సేన్ సాహెబుగారికి తెలియజేసిరి. జకీర్ హుస్సేన్‌గారు ఉపన్యసించుచు వార్ధా విద్యావిధానము అన్న శీర్షికనుగూర్చి తెలుగునాటకం ఏకాంకనాటకాలు, నవలలగూర్చి చర్చింపబడును. మూడో సభయందు, అచ్చుపని, ప్రచురణలు, గ్రంథాలయములు, నాటకరంగములు సినిమాలగూర్చి విమర్శ జరుగును ఇది దినమంతటి కార్యక్రమం.

అఖరిరోజున, స్త్రీలసమస్యలు, సంఘసంస్కారోద్యమములు, ఆంధ్ర దేశంలో సాంఘికజీవితం మూర్చగూర్చి చర్చించబడును.

తుదిభోజనంలో పాల్గొన ప్రముఖ గ్రంథకర్తలు పత్రికలు, వ్యాపకర్తలు ఆహ్వానింపబడిరి.

వీరేశలింగం పంతులుగారి వ్రాతలలో ముఖ్యమైనవి సుమారు వేయాపేజీల విషయం నిపుణుల సంఘం వారు పంచిరి. అవి త్వరలో ముద్రించుటకు తగు ఏర్పాటులు చేయబడుచున్నవి. ఉత్సవాలకు వసూళ్లు జరుపుచున్నవి. ధనము తగినంత వసూలయినచో ఆంధ్రవిశ్వవిద్యాలయమునందు వీరేశలింగం పంతులు పేట నొక ఉపన్యాసపీఠం ఏర్పాటు చేయదలచితిమి పంతులుగారి సేవను మెచ్చినవారు వారి కృషియందు దృఢమైన నమ్మకంగలవారు అనేకులుండియుంద